Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 17-11-42 * No. 205

315481

అడ్మిరలు డార్లనుతో మిత్రమండలి ఒడంబడిక

అఖిలపక్ష సమావేశం

డిసంబరులో సమావేశపరచు ఉద్దేశం

సఫ్రూ, సి. ఆర్. ఆలోచనలు

అలహాబాదు, నవంబరు 16:—

భారతదేశమందలి వివిధ రాజకీయ పక్షములలో ఏకీభావమును కలుగజేసి, ఎల్లరును చేరి తాత్కాలిక ప్రభుత్వ సంస్థాపనకు గోయుటకై డిసెంబరు నెలాఖరుకు అఖిలపక్ష సమావేశమును జరుపుటమునుగంటి సర్ తేజ్ బహాదూర్ సప్రూ, శ్రీ సి. రాజగోపాలాచారిగార్లు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది.

నవంబరు 21, 22 తేదులలో ఢిల్లీయందు జరుగనున్న నిష్పక్షమహాసభ స్థాయిసంఘ సమావేశమం దీవిషయము చర్చింపబడవచ్చును. అందుకు పైకొనవలసిన చర్యలనుగూర్చికూడ స్థాయిసంఘమువారు చర్చింపవచ్చును. సమాగమను అఖిలపక్ష సమావేశమును జరుపుటకు పూర్వము, దానియొక్క సాధ్యాసాధ్యములను ఆలోచించుటకు ఈ నొక చిన్నసంఘము ఈ నెలాఖరులోపుగా అలహాబాదులో కూడవచ్చును.

శ్రీ సి. రాజగోపాలాచారిగారి కార్యక్రమం

అలహాబాదు, నవంబరు 16:—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ సాయంత్రం ఢిల్లీ మెయిలులో బయలుదేరి రేపు ఉదయం ఢిల్లీ చేరెదరు. ఇప్పటికార్యక్రమము నవసరించి, ఆమరుసటి దినమే ఢిల్లీనుండి చెన్నపురికి బయలుదేరెదరు.

జిన్నాపై ద్వేషభావము లేదు

ఫజ్లుల్‌హక్క ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16:—

బెంగాలుప్రధాని ఏ. కె. ఫజ్లుల్‌హక్ గారీక్రింది ప్రకటన గావించిరి:—

ఢిల్లీ పత్రికాప్రతినిధులతో నేను గావించిన సంభాషణ ఢిల్లీపత్రికలలో వికృతముగా ప్రకటింపబడినది. అందులో యెట్టి సత్యము లేదు. జిన్నాపైగాని, లీగుపైగాని నేను శత్రుత్వము సాధించుటలేదు. జిన్నాగారితో నే నెప్పుడు మిత్రభావముననే యుంటిని. ఇకముందు గూడ నట్లే యుండును. నేను లీగులోనే యుంటిని యని, మరల లీగులో ప్రవేశించుప్రశ్న ఉదయించదని మాత్రము నేను చెప్పియుంటిని. పత్రికలకు వార్త పంపినవారిట్టి కల్పనలు చేసిరి. జిన్నాగారుగాని, లీగునందలి మిత్రులుగాని పత్రికాప్రకటనవల్ల మోసపోరాదు. జిన్నాతోగాని, లీగుతోగాని నేను శత్రుత్వము సాధించుటలేదు. జిన్నాతో నా సంబంధము చాలా అనుకూలముగా నున్నది.

ఈజిప్టు యుద్ధం:

బ్రిటిష్ సేనలు మర్సూబాఆక్రమించినవి

బెంగాజీపై బ్రిటిష్ విమానదాడి

కైరో, నవంబరు 16:—

నిన్న బ్రిటిషువారి 8 వ సేన మర్సూబా రేవును ఆక్రమించెను.

శత్రుసేనలు తరుమబడుట

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

సైరెనీషియా పశ్చిమ ప్రాంతములో జర్మను టాంకుదళములు వెనుకకు పారిపోవుచున్న శత్రుసేనలను చెన్నంటి బాంబులను ప్రయోగించుచున్నవి. కాని మిత్రవిమానాలను శత్రువిమానాలు లేవియు ఎదిరించి అడ్డగించుటలేదు. సిరినీకన్నీ బెంగాజీకన్నీ మధ్యనున్న శత్రు మోటారు శకట శ్రేణిపై మిత్రవిమానాలు విరివిగా బాంబులను వేసినవి. ఒక్క శత్రు విమానం నేటి సాయంకాలం పడగొట్టబడెను. 24 మోటారు శకటములు ఆగిడాబియా-ఎల్ ఆగిలా రస్తామీద ధ్వంసము చేయబడెను.

విమాన దాడులు

జాలోకు పడమరగా 60 మైళ్ల దూరంలో ఉన్న శత్రు ఫిరంగిమోటారుదళములపై బ్రిటిష్ విమానాలు బాంబులువేసెను. అచట 20 శత్రుశకటములు ధ్వంసం చేయబడెను.

అచట మొదటి 8 దినాలలో శత్రు విమానాలు పడగొట్టబడెను.

ట్యూనిసు విమానాశ్రయంలో వున్న 6 పెద్ద జర్మనువిమానాలు నవంబరు 14 తేదీన నాశనంచేయబడెను. శని రాత్రికూడా తిరిగి ఆ విమానాశ్రయంమీద బాంబులు వేయబడెను. అచటి కాగ్జానాలమీద బాంబులను వేయగా పెద్దమంటలు లేచెను.

ఈ విమానదాడులలో 5 మిత్రవిమానాలు తిరిగి రాలేదు.

బెంగాజీమీదను టోబ్రూకావరకు పోయే కోస్తారస్తామీదను శనివారంరాత్రి ఎక్కువ విమానదాడి జరుపబడెను.

జెనరలు డిగాల్ అసంతృప్తి ప్రకటన

ఈ ఒడంబడికకు స్వతంత్ర ఫ్రెంచిపక్షము అంగీకరింపజాలదు

లండను, నవంబరు 16:—

ఉత్తర ఆఫ్రికాలో మిత్రమండలివారు విషీ ఫ్రాన్సు అధికారులతో గావించుకొనిన ఒడంబడికలపట్ల అసంతృప్తి తెలుపుచు స్వతంత్ర ఫ్రెంచి పక్షపు నాయకుడు జెనరలు డిగాలిగారీ క్రిందిప్రకటన గావించిరి:—

"ఉత్తరాఫ్రికాలో విషీ మంత్రితో మిత్రమండలి జరుపు రాయబారములలో మా స్వతంత్ర ఫ్రెంచిపక్షము పాల్గొనుటలేదు. ఉత్తరాఫ్రికాలో విషీ అధికారమును స్థిరపరచు ఒడంబడికను కుదుర్చుకొనుటే ఈ రాయబారముల ఉద్దేశ్యమగుచో మా స్వతంత్ర ఫ్రెంచిపక్షము అట్టి ఒడంబడికను ఆమోదింపజాలదు. ఫ్రెంచి సామ్రాజ్యదేశముల పునరాక్రమణమును, ఫ్రెంచిప్రజలను ఏకముచేయు ప్రయత్నములను, ఫ్రెంచివారి గౌరవమునకు విరుద్ధము కానిరీతిగా కొనసాగవలెను."

డిగాలీగారు తమవైఖరిని బ్రిటిషు ప్రభుత్వమునకు తెలియజేసిరి. యుద్ధావసరముల కవసరమగు రీతిగా మిత్రమండలి ప్రవర్తించుటకు మాకు అభ్యంతరములేదు కాని ఫ్రెంచిప్రజలకు స్వతంత్ర ఫ్రెంచిపక్షమువారి ప్రతినిధులని గుర్తించి తదనుగుణముగా మిత్రమండలి ప్రవర్తించుట ముఖ్యతమ" మని డిగాలీగారు స్పష్టపరచిరి.

పూర్వచరిత్ర

లండను, నవంబరు 15:—

విషీమంత్రి డార్లనుగారు ఉత్తరాఫ్రికాలో మొరాక్కో ఆల్జీరియా ప్రాంతములకు వచ్చి అచ్చటి అమెరికను సర్వసేనానియగు ఈసెన్ హోవరుగారితో ఒడంబడిక చేసిరని మిత్రమండలి పక్షమున చేరిన ఫ్రెంచివారి శత్రుసేనలు తరుమబడుట ఫలితంగా ఈసెన్ హోవరుగారు డార్లనుగారిని ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచివారి క్షేమమును చూచుకొను అధికారిగా నియమించిరి. అచ్చటి ప్రభుత్వమును డార్లనుగారే కొనసాగింతురు. యుద్ధసమయమున పరిపాలన ఒడిదుడుకులు లేకుండ జరుగుటకత్యవసరముగనుక అట్లు జరుగుటకు గాను డార్లనుగారికి ప్రస్తుతము బాధ్యత ఒప్పగించి ఈ పదవి యొసగవలసి వచ్చెనని బ్రిటిషురేడియో ప్రకటించినది.

జెనరలు డిగాలివైఖరి

ప్రస్తుత ప్రపంచ యుద్ధ ప్రారంభదశలో జర్మనీకి లొంగిపోయి యుద్ధము చాలించినట్టి విషీ మంత్రివర్గమును తొలగించి ఫ్రాన్సులో స్వతంత్ర ఫ్రెంచి ప్రభుత్వమును ఏర్పరచుటకు లండనులోని డిగాలీ సేనాని, ఎదురు చూచుచుండెను.

ఇప్పుడు ఉత్తరాఫ్రికాలో మిత్రమండలి జయించిన మొరాక్కో ఆల్జీరియా ప్రాంతములకు డార్లనుగారిని ప్రభుత్వాధికారిగా మిత్రమండలి నియమించెను గాని, డిగాలీగారిని గాని వారి ప్రతినిధినిగాని కాదు. అందుపై డిగాలీగారీవిధమున ఒకప్రకటన గావించిరి.

తొందరపడుట ఉచితంగాదు

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"మిత్రమండలి సంప్రతింపులు జరిపినవిషీ మంత్రి డార్లనుగారే విషీ మంత్రివర్గమునకు అధిపతియగు పెటెయిన్‌గారిని త్రోసివేసిరి. పెటెయిన్‌గారు డార్లనుగారి చర్యను ఖండించిరి. కాబట్టి డార్లనుగారు కూడ విషీ అధికారమునకు వ్యతిరేకులనియే చెప్పవలెను.

ఇంకను ట్యూనీషియాలో యుద్ధము సాగుచున్నది. కాబట్టి ఉత్తరాఫ్రికా పడమటి భాగంలో యుద్ధము ముగియలేదు. యుద్ధము ఆఖరైనదగ్గర పరిపాలనకు శాశ్వతమైన ఏర్పాట్లు చేయవలసియుండును. కాని ఇప్పుడు కాదు. కనుక ఆలోగా డిగాలీగారు తొందరపడుట ఉచితముకాదు.

డార్లను నియామకం తాత్కాలికపు ఏర్పాటే

యుద్ధము ముగియువరకు అమెరికను సర్వసేనానియగు ఈసెన్ హోవరుగారికి శివ యిష్టమువచ్చినట్లు చేయుటకు అధికారముండవలెను. డార్లనుగారి నియామకము విజయమునకు తోడ్పడు నని అతనికి తోచినది. అట్లతను చేయుటకు అభ్యంతరముండరాదు. ఈ ప్రాంతమున యుద్ధము ముగియువరకు ఇట్టి ఏర్పాటు చేసినందువల్ల వచ్చిన నష్టమేమియు లేదు.

ఫ్లాండిన్ పూమాగార్ల రాక

వెనుక విషీమంత్రివర్గములో విదేశాంగ మంత్రిగానుండిన ఫ్లాండినుగారును దేశీయాంగ మంత్రిగా నుండిన పూమాగారును ఆల్జీరియా ప్రాంతమునకు వచ్చిరి.

5 వేల జపానుసైనికుల నాశము

చీనాలో జపానువారికి గొప్ప అపజయము

చుంకింగు, నవంబరు 16:—

నేడు చైనాసైనికాధికారి లీ క్రింది ప్రకటన గావించి:—

దక్షిణపశ్చిమాంగ యుద్ధములో 5 వేల మంది జపానీసు సైనికులు మరణించిరి, లేదా గాయపడిరి. ఇచ్చట 40 వేల జపానీయులు విమానసహాయముతో ఇసాన్ కొండలలో దాడి ప్రారంభించియుండిరి జపానువారి ప్రధానసేన నవంబరు 12 తేదీన పారిపోయెను. మిగిలిన సేనను యిప్పుడు చైనావారు చుట్టుముట్టుచున్నారు.

టూనీసియాలో యుద్ధము

బ్రిటిషుసేనలే ఎక్కువగా పాల్గొనుచున్నవి

వెనుకకు తగ్గకూడదని జర్మనుసేనలకు కఠినమగు ఉత్తరువు

లండను, నవంబరు 16:—

ట్యూనీసియాలో మిత్రమండలిసేనలు బిజర్టా వరకు త్రోసికొనివచ్చినవను వార్త నిజముకాదు కాని పర్వతముల కనువులగుండ శీఘ్రపురోగమనము సాగించుటకు ప్రయత్నించుచున్న వని మిత్రమండలిప్రకటనలో కలదు.

బాట్లరు ఉత్తరువు

ట్యూనీసియాలోని జర్మను సేనలు ప్రాణము లొడ్డియైనను పోరాడవలెను, కాని వెనుకకు పోకూడదని హిట్లరు ఉత్తరువుచేసినట్లు ఉత్తరాఫ్రికాలో బ్రిటిషువారి వశమందున్న మొరాక్కోరేడియో తెలియజేసెను.

శత్రు విమానసష్టము

ట్యూనీసియా కోస్తాదగ్గర 42 జర్మను విమానములు కూలినవి. మరి 19 భస్మమైనవి.

ఇక్కడ పోరుచున్న మిత్రమండలి సైన్యములో అత్యధికభాగము అనగా నూటికి 90 వ వంతు బ్రిటిషుసేనలే నని బ్రిటిషు సేనాని ఆండర్సనుగారు జెల్లడించిరి. ఈ బ్రిటిషుసేన లన్నియు ఒకటవ బ్రిటిషుసైన్యమునకు చెందినవి.

ఆల్జీరియాలో మిత్రమండలిసేనలకు స్థావరము

ఈసైన్యంలో కొంతభాగము ట్యూనీసియాలో ప్రవేశించినది. మిగతాసేన అవసరమైనపుడు ట్యూనీసియాలో ప్రవేశించుటకు గాను ఆల్జీరియాలో సిద్ధముగా నున్నది. కొంతఅమెరికనుసేనకూడ ఆల్జీరియావచ్చినది.

కొన్నివేల క్రొత్తసేన

మిత్రమండలిసేన కొన్నివేలు క్రొత్తగా నావలపై ఆల్జీరియాలో దిగినది. ఆకాశ గొడుగులద్వారా క్రిందకు దిగి యుద్ధముచేయగల సైనికులుకూడా చాలామంది తెప్పింపబడిరి.

ఆల్జియర్సునగరము ఈసైనికులతో నిండిపోయెను.

మొట్టమొదట అచ్చటచ్చట పిగిపై శత్రుభావముకలవారు తుపాకులు కాల్చిరి. కాని ఇప్పుడటువంటి ప్రమాదములు లేవు. నగరములో ఆహారపదార్థములుగాని సబ్బు సిగరెట్లు మొదలగు సామానులుకాని లేకపోవుటవల్ల వీరు చాలా ఇబ్బందిపడుచున్నారు.

బ్రిటిషుసైనికుల జాగ్రత్తలు

నావలమీద వచ్చు ఆహారపదార్థములనే గాని నగరములో అంగళ్లలో వేలిసి కొనితినరాదని మిత్రమండలిసేనానికట్టడిచేసెను. ఇక్కడ జనసంఖ్య ఎక్కువగా నున్నది. తిండితక్కువ.

అమెరికను సర్వసేనాని యుద్ధరంగమునకు వచ్చుట

ఈ ప్రాంతములకు అమెరికను సర్వసేనానియగు ఈసెన్ హోవరుగారు తమ సిబ్బందితోసహా ట్యూనీసియా యుద్ధరంగము సద్దికరుదెంచుచున్నారు.

ఫ్రెంచివారి సహకారము

బ్రిటిషు అమెరికనుసేనలతో ఫ్రెంచిసేన సహకారము చేయుచున్నది. ఆల్జీరియాలో ఓరన్ పట్టణములో ఫ్రెంచిసేన అమెరికను సేనతోచేరెను.

ఫ్రెంచి పరాక్రమమునుగురించి వచ్చిన వార్తను బ్రిటిషురేకియో ఇట్లు విపులీకరించెను. "ట్యూనీసినుండి జెడియిడావంకకు ఒక జర్మను గస్తీమోటారుసైకిలు సైనికదళము వచ్చుచుండెను. ఫ్రెంచివారు ఫిరంగులు బారుపెట్టగా ఆగజాలక నాలుగు మూలలకు పారిపోయినవి."

ఫ్రెంచి అమెరికను మైత్రి

యుద్ధవిరామప్రకటనకు ముందునుండియు గూడ అమెరికనుసైనికాధికారులకు ఫ్రెంచి ప్రజలకు అత్యంతమగు మైత్రి ప్రారంభమయ్యెను. పుష్పహారములు వేసియు ఫ్రెంచి జాతీయ త్రాగుట పిచ్చియు అనేకవిధముల సైనికులను వీరు సత్కరించిరి.

బ్రిటిషునౌకాదళము

బ్రిటనునుండి బయలుదేరి మధ్యధరా సముద్ర పశ్చిమభాగములో ప్రవేశించు

మ్యూనిచ్‌లో రామెలు సేనాని

హిట్లరుతో సంభాషణ

లండను, నవంబరు 16:—

జర్మను సరిహద్దులలో నున్న రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రామెలుసేనాని జర్మనీలో మ్యూనిచ్ నగరములో ఉన్నాడు. హిట్లరుతోను, హెడ్ హిట్లరుతోను తదితర జర్మనుఅధిపతులతోను కొన్ని ముఖ్యవిషయములను చర్చించుచున్నాడు. ఈజిప్టులో జర్మను సేన పారిపోవుటవల్ల రామెలుయెడల జర్మను అధికారులకు అసహ్యభావము కలిగినది. లిబియాలోని జర్మనుపటాలములకు రామెలుగారి స్థానే రాంకేగారు సేనానిగా నియమింపబడిరని తెలియుచున్నది.

చోట నున్న బ్రిటిషు నౌకాదళము అత్యంతబలసంపన్నముగా నున్నది. ఈమార్గమును అరికట్టుటకు శత్రువుచేసిన ప్రయత్నములవల్ల బ్రిటిషు నౌకాదళమునకు నష్టము కలిగినదిగాని అది చాలా స్వల్పము.

ఈమార్గముగుండానే మిత్రమండలి తన సేనలను ఉత్తరాఫ్రికా పడమటిభాగమును మొరాక్కో ఆల్జీరియాలలోనికి ప్రవేశించుట సులభము.

బ్రిటిషు రాజకీయ అధికారులరాక

లండను, నవంబరు 16:—

అమెరికను సర్వసేనాని యగు ఈసెన్ హోవరుగారితోపాటు ఒక బ్రిటిషు రాజకీయాధికారికూడ మొదటినుండియునుండెను. ఉత్తరాఫ్రికాలో రాజకీయసంభవములను గురించి బ్రిటిషుప్రభుత్వమునకు నివేదించుట ఈ రాజకీయాధికారి కర్తవ్యము.

ఇప్పుడు మరికొందరు బ్రిటిషు రాజకీయాధికారులు దయచేసిరి. యుద్ధారంభము కన్న ఆక్రమణానంతరము ఎక్కువ రాజకీయసమస్యలు పొడమును. గనుక వాటిని పరిష్కరించు నిమిత్తం వారిని నియమించుట అవసరమయ్యెను.

ముస్లిములకు అభయము

తమ ఆక్రమణము క్రిందకువచ్చిన ఫ్రెంచి మొరాక్కోలో ముస్లిము మతాచారములకు భంగము కలుగదని మొరాక్కో సుల్తానుకు అచ్చటి అమెరికను సేనానియగు పేటన్ గారు వాగ్దానము చేసిరి.

సాలమను దీవులయుద్ధం

23 జపానునావలు ముంచబడినవి

గ్వెడాల్‌కెనారుకై జపాను మరొకయత్నం గావింపజాలదు

అమెరికా ప్రభుత్వప్రకటన

వాషింగటను, నవంబరు 17:—

అమెరికాప్రభుత్వయుద్ధశాఖవారు నేడు యీ క్రింది విషయములను తెలియజేసిరి. సాలమనుదీవుల ప్రాంతంలో జపానునౌకాదళమున్నూ, అమెరికను నౌకాదళమున్నూ చేసిన నౌకాయుద్ధంలో 23 జపానునావలు ముంచబడెను. గ్వెడాలుకెనారుకు పోవుచుండిన ఒక జపానునావల మధ్యలో 8 సైనికవాహకనావలు ముంచబడినప్పుడు 24 వేల జపానుసైనికులు గలశివివారంనాడు నీటిలో మునిగి మరణించిరి.

అమెరికను నౌకాదళమునకు హెచ్చు నష్టము కలుగలేదు. జపానువారు పంపిన పెద్ద సైన్యంలో స్వల్పభాగము సాలమను దీవులలోని ఆగ్నేయభాగమునకు చేరగల్గెను.

అమెరికా స్థితి స్థిరపడినది

ఈ నౌకాయుద్ధంలో జపానుకు కలిగిన యీ నష్టమువల్ల అమెరికనుబలము యీ ప్రాంతంలో స్థిరంగా పాదుకొనియున్నది. కాబట్టి జపానుకు కలిగిన యీ అపారనష్టమువల్ల తిరిగి గ్వెడాలుకెనారు ప్రాంతంలోని ప్రతాపమును చూపుటకు తిరిగి మరొక ప్రయత్నము చేయజాలదు. గ్వెడాలుకెనారు చాలా మంచి ఆయువుపట్టువంటి యుద్ధరంగము. దానిని జపానువారు వశపరచుకొనలేరు.

జపానుప్రయత్నాలు విఫలమైనవి

నైరృతి పసిఫిక్కు సముద్రములోని అమెరికను నౌకాదళమునకు అధిపతియైన అడ్మిరలు నిమిట్జుగారిట్లు చెప్పిరి. గ్వెడాలుకెనారును పట్టుకొనుటకై జపానువారిప్రయత్నములు విఫలములైనవి. అచట వైరుసు అడ్మిరలు హాల్సీగారు తమ దండయాత్రను జపానువారిమీదకు దివ్యంగా సాగించిరి. శత్రువులకు గల యుద్ధ రవాణానావలు కొంచెమించుమించు పూర్తిగా నాశనమైనవి.

11 జపాను యుద్ధనావల నష్టము

సాలమను దీవులవద్ద 11 జపాను యుద్ధనావలు ముంచబడెను. ముంచబడిన యీ యుద్ధనావలలో ఒక పెద్ద యుద్ధనావయున్ను 3 పెద్ద క్రూయిజరులున్నూ చేరియున్నవి. యుద్ధ రవాణానావలు 12 నాశనము చేయబడెను. 7 చిన్న యుద్ధనావలు ఛిద్రపరచబడెను.

శత్రువిమాన నష్టం

సాలమను దీవులలోని శత్రువిమానాశ్రయములమీద అమెరికను విమానాలు దాడి జరపవలెను. నేలమీదనుండగా 8 విమానాలు నాశనము చేయబడెను. మరికొన్ని విమానాలు మరఫిరంగులను కాల్చుటవల్ల నష్టపరచబడెను. శత్రువుల ఆయుధసామగ్రి డిపోలు, పెట్రోలుడిపోలు తునలుపట్టబడెను.

టిమూరుదీవిలో శత్రువశమైయున్న మవటూటో అనే గ్రామముమీద మిత్రవిమానాలు దాడిచేసి బాంబులువేసెను.

జపానునావ విధ్వంసం

నైరృతి పసిఫిక్కు, నవంబరు 16:—

రాబౌలు రేవుపట్ట రెండు జపానునావలపై మిత్రవిమానాలు బాంబులు వేసెను. ఒకనావ ప్రేలి బద్దలైనవి.



'నేను గాంధిని చూచియుండిన దేశపరిస్థితి మారియుండెడిది'

రాజప్రతినిధినిర్ణయమే ఇప్పుడు ప్రధానసమస్యయని ప్రజలుమరవకూడదు

అలహాబాదు సభలో సి. ఆర్. ప్రకటన

అలహాబాదు, నవంబరు 16:—

అలహాబాదులో ప్రొగ్రెస్ క్లబ్ గారు జరుపుచున్న మాట్లాడుచు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు ప్రజలందరును మరికొన్ని దినములవరకు తక్షణ సమస్యలను గురించి ఆలోచించక, రాజప్రతినిధి తమకు అనుమతిని నిరాకరించుటను గురించిదే ఆలోచించుచు, తమకు కలిగిన ఆటంకమును నివారించుటకుగాను తీవ్రముగ ప్రయత్నించవలసినదని కోరిరి. "ఆ స్థితిలో మరపు పరిస్థితులు వారా కాలా, నేను సూచించిన పథకము పొసగునా, పొసగదా అనునవి సమయముల నిర్ణయము కట్టిపెట్టును. వాని మంచిచెడ్డ లిప్పుడు చర్చనీయములు కావు. గాంధీజీని చూచుటకు ప్రతినిధి నాకనుమతి నిరాకరించుట వివేకమా, న్యాయమా, ఉచితమా అనునట్టి దొక్కటే విచారణీయాంశము.

ఇండియా ప్రభుత్వంవారివాదం అసంగతమైనది

"నేను కేవలం నాకు గాని మరెందరివారికి నష్టం హానియగుచో గాక మరి నిరాకరించితిమనుట అసంగతము. కాంగ్రెసుతో నేను భేదించి, కాంగ్రెసును వీడుటంచేతనే మహాత్ముని చూచుటకు నాకు ఎక్కువ హక్కుకలదు. దేశమున శాంతి నెలకొల్పబడలేదు కావున నేను గాంధిగారిని చూడ వీలులేదనుట పరిమాణమాట కాదు. గవర్నరుజనరల్ గారవలంబించిన విధానమంటే ఉత్తమమైన పద్ధతులవలన ఈ అల్లరులను అణచుటకుగానే నేను గాంధిగారితో సంభాషింపసమకట్టితిని. నే జేయు ప్రయత్నములవలన అల్లరులకు అడ్డువచ్చుచున్నానని చాలమంది తలంచుచున్నారు. ఔను. ఈ అల్లరులు కూడవనియే నా అభిప్రాయము. కాని, గాంధిజీని చూచినందువల ఈ స్థితి మరింత అధ్వాన్నమగునా? మీదుమిక్కిలి, నాకు అనుమతి యొసంగబడినచో దేశపరిస్థితి మారియుండెడిది. పరిష్కారము, సమాధానముల వల్ల తప్ప మరొక తెరగున ప్రతిష్టంభన నివారించుటకు సాధ్యముకాదు.

త్వరలోనే పరిష్కారం కుదరగలదు

ఈ నిరాకరణము తాత్కాలికమే. త్వరలో పరిష్కారము కుదురగలదని దీనివల్లనే నాకు విశ్వసమగుచున్నది యుద్ధము ముగియులోపుగ ఏదొకవిధ మను, చిహ్నముగానైనా, అస్థిపంజరముగానైన, మన కొక ప్రభుత్వ మేర్పడునదో ప్రపంచ జాతులలో మన కుచితస్థాన మేర్పడజాలదు. యుద్ధము తంతమగుటలోపల ఈ దేశమున మన స్వంత ప్రభుత్వ మేర్పడగలెను. లేనిచో, ఇండియాకు ఇంపీరియల్ కార్యదర్శియే ప్రతినిధిగా నుండగలడు. ఇంతకంటెను నాకు భయకారణ మింకొకటి లేదు."

రాజప్రతినిధికి భారత వాణిజ్యసంఘంవారి విజ్ఞాపన

బొంబై, నవంబరు 16:—

మహాత్మ గాంధిగారిని సందర్శించి మాట్లాడుటకు మధ్యవర్తులకు అవకాశము కలుగజేయవలసినదిగా భారతవాణిజ్యసంఘమువారు రాజప్రతినిధికి విజ్ఞాపన జేసిరి. రాజప్రతినిధి ఆంతరంగిక కార్యదర్శికి అందిన తంతివార్తకుందిట్లు విన్నవించుకొనిరి:

"మహాత్మ గాంధిగారితో సంభాషించుటకు శ్రీమాన్ రాజగోపాలాచారిగారికి రాజప్రతినిధి అనుమతి నిరాకరించినందులకు మేము మిక్కిలి విచారించుచున్నాము. భారతీయులు తమలో తాము ఒడంబడికకు నేర్పరుచుకొనుటకు ప్రభుత్వమువారు హర్షించుదురని పలుమారులు ప్రకటించియుండిరి. శ్రీ రాజగోపాలాచార్యులువంటివారలు కలిసి సంభాషించనిదే అట్టి పరిష్కారమెట్లు సాధ్యమగునో మేమూహించలేకున్నాము. ఇందువలన, ప్రభుత్వము వారికి పరిష్కారమే మీతము ఇష్టము లేదని ప్రజలూహించవలసి వచ్చుచున్నది. యుద్ధము ముగియువరకు కాంగ్రెసు నాయకులను నిర్బంధమునుండుంచవలెనని ప్రభుత్వమువారు తలంతురేని, ప్రకృతమందు ప్రభుత్వము పరిష్కారమునువాంఛింపదేని భారతచరిత్ర విషాదాంతముగ పరిణమించగలదు."

ఫ్రెంచివారి అమెరికను మైత్రి

యుద్ధవిరామప్రకటనకు ముందునుండియు గూడ అమెరికనుసైనికాధికారులకు ఫ్రెంచి ప్రజలకు అత్యంతమగు మైత్రి ప్రారంభమయ్యెను. పుష్పహారములు వేసియు ఫ్రెంచి జాతీయ త్రాగుట పిచ్చియు అనేకవిధముల సైనికులను వీరు సత్కరించిరి.

బ్రిటిషునౌకాదళము

బ్రిటనునుండి బయలుదేరి మధ్యధరా సముద్ర పశ్చిమభాగములో ప్రవేశించు

రు. 100/-లు బహుమతి

సంతానసిద్ధికి

స్టార్ పౌ

సంతానసిద్ధికి అమోఘమైన మందు. బట్టీస్టు ఆపదు. మూడు మాత్రలు చాలును వేలకొలది మందికి లాభించింది. ఒక సం॥కు సరిపోవునది రు. 2-4-0. మూడు సం॥లకు రు. 5-0-0. అయిదు సం॥లకు రు. 10-0-0. మంచి జీతము, కమీషనుపైన ఏజంట్లు కావాలి. M (2-65)

MAGIC CURE MEDICINE SUPPLY CO. (A. P. M.)
P. B. 203, Lahore.

కావలెను

మద్రాసు కార్పొరేషన్

శ్యానిటరీ యిన్‌స్పెక్టర్ల సర్టిఫికేటు

పరీక్ష ప్యాసైనవారినుండి అసిస్టెంటు హెల్త్ ఆఫీసరుగారి దరఖాస్తులు కావలెను. జీతం గ్రేడు రు 30-4-50లు. అర్హతలు, వయస్సు, కులమువగైరా పూర్తివివరములు తెలుపుము, దరఖాస్తులు 1942 నవంబరు 25 వ తేదీలోగా కమీషనరుగారికి చేరులాగున పంపుకొనవలెను.

మద్రాసు 14-11-42 పి. పుల్లారెడ్డి, కమీషనరు.

చిన్న పబ్లిసిటీ ఫిలిములకు ప్రశస్తమైన కథలకు భావములుగాని పూర్తియగు నాటకరచనలుగాని కావలెను. కథలు యుక్తియుక్తములుగాను, మానవప్రకృతి కనుగుణముగానుండి నిత్యజీవితమునకు అతికినట్లుండవలయును. ఈ యుద్ధము, జాతికి, ప్రజాసామాన్యమునకు యేవిధముగా మార్పు కలుగజేయుచున్నదియు తెలుపుచు, దేశసేవకు, త్యాగమునకు, ధైర్యసాహసములకు, పౌరాణికత్వమునకు, మానవుని కుండవలసిన ధీరోదాత్తగుణముల యుత్కృష్టతను విశదీకరించుచుండవలెను. మరియు కూలిపనియందుగల ఘనత, అపాయపరిస్థితులలో చూపకలిగిన మనోస్థైర్యము, త్యాగాభిమానము, మానవకారుణ్యము మొదలైనవిగూడ చేరియుండి వివాదాస్పదములైన విషయములు కాపుండి యుండవలెను. అంగీకరించిన కథలకు, భావములకు రు 100/- లు మొదలు రు 400/- లవరకు పారితోషిక మివ్వబడును. రచనలు ఇంగ్లీషులో పంపవలెను. అడ్రసు:- కంట్రోలర్ ఆఫ్ ఫిలిం పబ్లిసిటీ, డిపార్టుమెంట్ ఆఫ్ యిన్‌ఫర్‌మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, న్యూఢిల్లీ.

నోటీసులు

నంద్యాల మునిసిపాలిటి

మునిసిపలు హైస్కూలు బిల్డింగు

కట్టుటకు గాను రు. 6000/-ల కును, మహమ్మదీయ మిడిలుస్కూలు బిల్డింగు కట్టుటకుగాను రు. 4000/-ల కును, సీల్డు టెండర్లు కమీషనరుగారికి 24 11-42 వ తేదీ సాయంత్రము 5 గంటల లోపల అందవలయును. స్పెసిఫికేషన్లు వివరములు ఆఫీసులో చూచుకోవలయును.

నంద్యాల మున్సిపలు ఆఫీసు, తేది 14-11-42. హెచ్. ఎ. ఖాన్, కమీషనరు.

బళ్లారి డి॥ ము॥ కోర్టులో
ఓ. యస్. నెం. 423/41,
ఇ. పి. నెం. 430/42

వాది:—కృష్ణశాస్త్రి.
ప్రతివాదులు:—1 బాలసరస్వతి వగైరా, తీర్పు బుంధస్థులైన (1) కామవధాని బాలసరస్వతి, (2) యీ బారాయణ శాస్త్రి, (3) యీ లక్ష్మీకాంతరావు కుమార్తె శాస్త్రి పురుషు సుబ్బా శాస్త్రి కొమార్లు సా॥ కాశినాథ (4) శాస్త్రి పంపాపతిశాస్త్రి మరుగుడు కొడిపి జంగలరామశాస్త్రి సా॥ బళ్లారి.

పై వ్యాజ్యములో డిక్రీపొందిన వి. కృష్ణశాస్త్రి మీద వారు, కాశీ కర్ల గ్రామంలోనుండు భూముల విక్రయమునకు గాను మనవి చేసుకొన్నందువల్ల విక్రయ ప్రకటన తరఫున నిర్ణయించుటకు గాను 7-12-1942 న కుదర్చబడినదని, ఇందు బట్టి తెలుపబడినది.

కందిపూర్ణప్రభారావు, బి.ఏ.బి.ఎల్; వాది వకీలు.

కాశ్మీర్
దగ్గు, కఫము, ఆయాసమునకు.
క్షారసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ కార్తీక శు॥ ఏకాదశి 1942 సం॥ నవంబరు 18 బుధవారం

బు॥ ఏ రా 11-20 ఉ భా॥ రా 3-18 వర్జ్యం ప 1-5 మొ 2 40 కు.

శు॥ ద్వాదశి నవంబరు 19 గురువారం

గు॥ జ్యా రా 10-48 వ రా 3-27 వర్జ్యం ప 3-23 మొ 4-59 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ నవంబరు 17 తేది
మంగళవారము

జిన్నాగారి ఆశాభంగం

జిన్నాగారింతవరకును, కాంగ్రెసును నిందించుటతోను, మహమ్మదీయులయందు మతోద్రేకమును రెచ్చగొట్టుటతోనూ, మహమ్మదీయులలో తన నాయకత్వమును బలపరుచుకొనుటకు ప్రయత్నించుచుండెను. ఈపద్ధతులు తాత్కాలికముగ లాభింపవచ్చును. కాని అవి ఎక్కువకాలము నిలువజాలవు. జిన్నాగారి స్థితి గూడ ఇంచుమించు అటులనే యగుచున్నది. జలందరనందు జిన్నాగారొనర్చిన ఉపన్యాసముల గాంచినయెడల నీ విషయము స్పష్టపడును. మహమ్మదీయులు శత్రించి కాంగ్రెసును ప్రతిఘటించునెడల, విసుగెత్తి కాంగ్రెసువారుగాని, తమ కొనర్చిన ఉపకారమునకు కృతజ్ఞతాపూర్వకముగ బ్రిటనుగాని ముస్లింలీగునకు భారతసామ్రాజ్యము నంతను కట్టపెట్టెదరని జిన్నాగారు తలంచిరి. కాని అటుల జరుగలేదు. బ్రిటిషు ప్రభుత్వము అటు కాంగ్రెసును కారాగారమునందుంచినది. అటుపిమ్మట నిపుడు ముస్లింలీగునగాని, ఇతరపక్షములనుగాని చేరదీసి రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించు మాటను ఏమాత్రము తలపెట్టుటయే లేదు.

"బ్రిటిషుప్రభుత్వము అవలంబించుచున్న ఈ వైఖరి దురవగాహముగనున్నద"ని జిన్నాగారు జలందరునందలి మహమ్మదీయ విద్యార్థి మహాసభలో ఆక్షేపించిరి. 'కాంగ్రెసు లేనిదే రాజ్యాంగపరిష్కారము అసాధ్యమ'ని బ్రిటిషు అధికారులు గావించుచున్న ప్రకటనలు జిన్నాగారికి విస్మయము గల్గించినటు లున్నది. కాంగ్రెసు నాయకులను నిర్బంధమునం దుంచినపిదప, బ్రిటిషుప్రభుత్వము తనతో రాయబారముల జరపి, ప్రభుత్వాధికారమును ముస్లింలీగునకు మార్చెదరని జిన్నాగారు పెట్టుకొనిన ఆశలు దీనిచే భగ్నమైనవి. అందుచే నీజలందరు ఉపన్యాసమున కూడ జిన్నాగారు, "మిగిలిన ప్రజాబాహుళ్యము మాట యెటులున్నను, పదకోట్లమహమ్మదీయుల సహకారమునైన పొందవలసినద"ని బ్రతిమాలుటకు ప్రారంభించెను. బ్రిటను సంగ్రామానంతరము గూడ తన సామ్రాజ్యమును నిలుపుకొనుటకే కృతనిశ్చయమైయున్నదని బ్రిటిషు ప్రధాని చర్చిలు ప్రకటించిన విమ్మట గూడ జిన్నాగారు ఇంకను ఇట్టి ఆశలయందుండి, మహమ్మదీయ ప్రజాబాహుళ్యము నంతను గూడ భ్రమలయందుంచుట శోచనీయము. కాంగ్రెసునే లక్ష్యపెట్టని బ్రిటిషు ప్రభుత్వము, ముస్లింలీగునకు జడిసి, ఈ దేశముపై పరిపాలనాధికారమును వదలుకొనిపోవునా? అటుల వదలుకొనిపోవు నుద్దేశము బ్రిటనున కున్నచో, 30 కోట్ల మహమ్మదీయేతర ప్రజాబాహుళ్యమును త్రోసివేసి అందు మూడవవంతైనను లేని మహమ్మదీయుల సద్భావముకొరకేల ప్రాకులాడవలెను? నిష్కలుషిత మగు చిత్తముతో క్షణ మాలోచించినయెడల, తమ వైఖరి, ముస్లింలకు లాభకారి గాకపోవుటయె గాక, భారతదేశ మంతకును గూడ అరిష్టకరమైనదను విషయము జిన్నాగారికి దెలియకపోదు.

అంతియగాక, మహమ్మదీయులకు మాత్రమే స్వయంనిర్ణయ సూత్రమును వర్తింపజేయవలె నని తాను దెలుపుచున్న పరతు ఎంత వికృతమైనదో, నిన్న, పంజాబు నిమ్నజాతుల స్వాగతపత్రమునకు సమాధానమొసగవలసి వచ్చినపుడు జిన్నాగారికి తెలిసియుండవలెను. మహమ్మదీయులకు, ముస్లింలీగు గోరుచున్న స్వయంనిర్ణయ సూత్రమును, ఇతర అల్పసంఖ్యాక వర్గములకు గూడ వర్తింపజేయవలెనను కోరిక జిన్నాగారికి ఆగ్రహము గల్గించినది. మహమ్మదీయుల కిది జన్మహక్కని జిన్నాగారనుచున్నారు. అట్లగుచో, ఇతరజాతులకు మాత్రము అట్టి జన్మహక్కు లేదా! మహమ్మదీయులు ప్రత్యేకమత మువారను కారణముచే తమ మతహక్కులను విజ్ఞానమును రక్షించుకొనుటకు గదా వారిట్టి హక్కును గోరుచున్నది. జిన్నాగారు గోరు పాకిస్థాన్‌నందు ప్రభుత్వాధికార మంతయు ఒక్క మహమ్మదీయుల చేతులందే యుండును. కనుక, ఆ ప్రాంతములయందలి ఇతర మతస్థులు తమ మతహక్కులగురించియు, విజ్ఞానమును గురించియు నెక్కువ భయపడవలసియుందురు. అందుచే, వారు తమకు గూడ స్వయంనిర్ణయ సూత్రమును గోరుటయందు తప్పెద్దియును లేదు. కుల మత తత్వములపై ప్రభుత్వ నిర్మాణము ఏర్పడుచున్నకొలదియు అల్పసంఖ్యాకులకు భయము లధికమగుచుండును. ఇట్టి చిక్కులను తొలగించుకొనవలెననినయెడల, దేశమునందున్న మతములకును సంఘములకును సరిసమానావకాశములు గల, కేంద్ర భారతప్రభుత్వమొక్కటేమార్గము. జిన్నాగారిపుడైనను ఈ విషయమును గుర్తించి, దేశవిభజన ప్రయత్నముల వదలి, ఇతర పక్షములతో గలసి, దేశస్వాతంత్ర్యసాధనకు కృషిసల్పుటుచితము. దీనికి అహంకారమును ప్రతిష్ఠను అడ్డుపడనీయరాదు. కాని, జిన్నాగారి చిత్తవృత్తియం దింకను అట్టి మార్పు గల్గు సూచనలు కనుపింపవు.

న్యూగిని యుద్ధం:

బూనా వైపుకు ఆస్ట్రేలియనుసేన

సొపూటాపై తీవ్రవిమానదాడి

లండను, నవంబరు 16:—

పైగృతిపసిఫిక్కులో నిరూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఆస్ట్రేలియనులు, అమెరికనుసేనలు న్యూగినీలోని బూనా వైపుకు గోనాలై పుకు నుండుకు సాగిపోవుచున్నవి. ప్రస్తుతం అమెరికనుసేనలు యుద్ధం చేయుచున్నట్లుగా వార్తలులేవు.

కుసుమిహదిని ఆస్ట్రేలియనుసేన జాటినది. అపెరికను విమానదళము ఆసేనలతో నుండుకు పోయి శత్రుసైనికస్థావరములపై బాంబులు వేయుచున్నారు. సోపూటాలోని శత్రువుల మకాలములపై నిన్న తీవ్రముగా బాంబులు వేయబడెను. బూనాకు పోయే రస్తామీద ఆస్ట్రేలియను సైనికులుగాములు మార్గపరీక్షచేయుచు ముందుకు పోవుచున్నారు శత్రుసైనికులు వారిని ఎదిరించుటకు రాలేదు.

ఖరారూపాయి నాణెములు

నియమిత కాలంలోగా ప్రాత నాణ్యాలు మార్చుకోవలెను

ఇండియా ప్రభుత్వప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16:—

ప్రభుత్వంవారిట్లు ప్రకటించిరి:—

1941 ఏప్రిలు 1 నుంచి విక్టోరియా రాణి రూపాయలు, సప్తమ ఎడ్వర్డు రాజు రూపాయలు వాడుకలో ఉండవని ప్రకటించినా బొంబాయి, కలకత్తా రిజర్వు బ్యాంకు ఇన్యూడిపార్టుమెంటు ఆఫీసులలో తీసుకుంటున్నారు. 1942 జూను 1 నుంచి ఆరకం అర్థరూపాయలు చలామణిలో ఉండవన్నాక బొంబాయి, కలకత్తా, మద్రాసు రిజర్వుబ్యాంకు ఇన్యూడిపార్టుమెంటు ఆఫీసులలో తీసుకుంటున్నారు. ఇప్పుడు ఆరిజర్వు బ్యాంకు ఆఫీసులలో గూడా 1943 మే 1 నుంచి తీసుకోరని నేడు ఫైనాన్సుడిపార్టుమెంటువారొక ప్రకటనజేసిరి.

ఇంకో ప్రకటనలో 1943 మే 1 లోగా అయిదోజార్జి, ఆరోజార్జి వెండిరూపాయలు చలామణిలో ఉండవన్నవి 1943 నవంబరు 1 నుంచి ఇండియా రిజర్వుబ్యాంకు ఆఫీసులలో గూడా చెల్లవనియు ఆ తేదీ నుంచే ఆ రూపాయలను గవర్నమెంటు ట్రెజరీలలో, పోస్టాఫీసులలో, రైల్వే ఆఫీసులలో గూడా తీసుకోరని తెలుపుచున్నారు.

అయితే యీ నిర్ణయించిన తేదీల తరువాత గూడా ఆ ఆఫీసులలో యీ నాణెములున్నవారు నిర్గీతకాలములోగా హాజరుపుచ్చుకోటానికి తనకు మించిన పరిస్థితులు లద్దుపడ్డయ్యెనని బ్యాంకువారికి తృప్తికరంగా ఉండేటట్లు సమాధానమయి యాగలిగితే వారి విచక్షణ ప్రకారం రిజర్వుబ్యాంకువారు తీసుకోవచ్చునని ఏర్పాటుజేసిరి.

త్వరగా దూర్చుకోవలెను

ఇప్పుడు నిర్ణయించిన వ్యవధి తగినంతగా ఉన్నది. సకారణంలో అడగనున్న ఆ రూపాయలను అర్థలను నూర్చుకోవచ్చు. చివరదాకా ఉండి ఒక్కసారి అంతా లెస్తే చిక్కుండి. అప్పుడు సకారణముగా ముందు రాలేకపోయిన వారివే ముందు తీసుకోవలెనని ట్రెజరీ ఆఫీసర్లకు ఉత్తరువు లిచ్చిరి.

అందుచేత ఖరా వెండిరూపాయ నాణెములు దగ్గరఉన్నవారు సాధ్యమైనంత త్వరలో దగ్గరున్న ట్రెజరీకిగాని యితర చలామణి ఆఫీసుకుగాని తీసుకుపోవలెనని సలహా యిస్తున్నారు. ఈ నాణెములు యెక్కువగా ఉన్నవాళ్లు ఆఫీసర్లకు తెలియజేసి వాటి పరీక్షకు తగ్గ యేర్పాటు చేసుకోవచ్చు.

ఇప్పుడు యీ వ్యవధిలోగా మార్చుకోని వారు యుద్ధమైన తరువాత చెల్లని ఖరారూపాయలు ఉంచుకున్నామే అనిన్ని, పోనీ కరిగించుకొని తుద్దచేసుకున్నదాన్ని యెంతో నష్టంతో అమ్మవలసివచ్చిందే అని విచారపడవలసి ఉంటుంది.

వెండినాణ్యాల విధానం

ఈ ప్రకటనలవల్ల ప్రభుత్వంవారు ఖరా వెండి రూపాయి నాణెములను తీసుకోరపోయినా వెండి యితరలోహాలు కలిపి నాణెములను తయారుజేయటంచేత వెండి ఉపయోగానికి యేమిన్ని భంగం కలుగదు. ఇప్పుడు పేర్కొన్న రూపాయి సగం వెండితో, సెక్యూరిటీ అంచుతోను కూడుకున్నది. పూర్తిగా చలామణిలోనే ఉంటుంది. ఇప్పుడు చేసిన ప్రకటనలు విక్టోరియా రాణి, సప్తమ ఎడ్వర్డు, పంచమ జార్జి ఖరా వెండినాణెములకు, ఆరోజార్జి బొమ్మతోనున్నవి అంచుతో చేసిన కొలది మాత్రం ఖరా వెండి నాణెములకు మాత్రం వర్తించును.

అదివరలో పూర్తిగా వెండిరూపాయి నాణెముగా ఉండేది. యికముందు కేవలం వాడుకకు రూపాయ నాణెంగా వుంటుంది. ఇప్పటికి 50 ఏండ్లకింద బంగారంతోపాటు వెండికూడా నాణెములలో ఉపయోగించే లోహంగా ఉండరాదని ప్రపంచమంతటా వదిలేయటం ప్రారంభించిరి. అప్పటినుంచి భారత ప్రభుత్వంవారుగూడా విరివిగా వెండినాణెములను ముద్రవేయటం టంకసాలలో మానేసిరి. ఇప్పుడీ ప్రకటనతో ఆ విధానం పూర్తిఅయినది.

చలామణి నాణ్యాల ఉపయోగం

ఇదివరలో వెండిరూపాయలో 11/12 వంతులు వెండిఉండేది. దాని మూలంగా రొంగనాణెములను సులభంగా తయారుచేయటానికి వీలుగాఉండేది. ఆలోపమేగాకుండా వెండిని నాణెములలో ఉపయోగించటం చాలా వ్యయంతోగూడినదని. వెండికొనగోలు అమ్మకం మార్కెటులో విరివిగా లేదు. భారత ప్రభుత్వంవారు కావలెనన్నపుడు కొనటం చాలా కష్టం, ఖర్చుగూడాను. ప్రభుత్వంగారివద్ద యెక్కువ నిలవ ఉన్నా అమ్మకం కొరకుండా ఉంటుంది. వెండి మారకంలో స్పెక్యులేషనుతోగూడా ఇండియాలో ఇతరవస్తువులధరలు తారుమారవుతుండేవి.

మేయరు చక్రయ్యశెట్టిగారికి విందు

కాందిశీకులకు గావించిన సేవ ప్రశంస

మదరాసు, నవంబరు 17:—

మదరాసు మేయరుపదవిని విరమించే శ్రీ వి. చక్రయ్యశెట్టిగారి గౌరవార్థము నిన్న రాత్రి విక్టోరియా పబ్లికుహాలులో విందు జరిగెను. కార్పొరేషను కౌన్సిలర్లు అధికారులు అధికారేతరులు పెక్కురుండి పురప్రముఖులు సుమారు 200 మంది విందుకు హాజరైరి.

విందు అనంతరం శ్రీ చక్రయ్యశెట్టిగారు తన మేయరు ఉద్యోగకాలములో చేసిన సేవను ప్రశంసిస్తూ పలువురు మాట్లాడిరి. బర్మా మలయాలనుండి వచ్చిన కాందిశీకులకు మేయరు నగరరక్షణ కమిటీద్వారా గారు అమోఘమైన సేవ చేశారనియు రాబోవు మేయరు అనుమతిమీద శ్రీ చక్రయ్యశెట్టిగారిని, యికతరువాత కూడా మేయరు నగరరక్షణ కమిటీఅధ్యక్షుడుగానే ఉండునట్లు చేసినయెడల బాగుండునని శ్రీ వెంకటానలంచెట్టిగారు చెప్పిరి.

శ్రీ చక్రయ్యశెట్టిగారి ప్రత్యుత్తరము

సూర్యధ్వనులమధ్య శ్రీ చక్రయశెట్టిగారు ఉపన్యసిస్తు పౌరులకు ముఖ్యముగా బీదసాదలకు కొంతైనను సౌకర్యాలు కలుగజేయుచుంటే మేయరుకు ఒక సంవత్సరకాలము చాలదనియు చెప్పిరి.

బర్మామలయాలనుండి వచ్చిన వేలకొలది కాందిశీకులకు సహాయపడే కార్యములను చేసే భాగ్యము తనకు కలిగినందుకు సంతోషము దెలిపిరి.

మేయరు పదవికి అభ్యర్థి

బ్రాహ్మణేతర కౌన్సిలర్లసభలో నామినేషను

మదరాసు, నవంబరు 17:—

జరుగబోవు సంవత్సరమునకు కొత్త మేయరును ఎన్నుకోటానికి ఎప్పటి ఆచారమనుసరించి నిన్న సాయంకాలము కార్పొరేషను బ్రాహ్మణేతర కౌన్సిలర్లసభ మేయరు శ్రీ వి. చక్రయ్యశెట్టిగారి అధ్యక్షతను జరిగెను. 30 మంది సభ్యులు సభకు హాజరయిరి. శ్రీ తాడులింగముదల్యారుగారు సభ వారిచే నామినేటు చేయబడిరి.

మేయరు ఎన్నిక కార్పొరేషను కౌన్సిలులో నవంబరు 19 వ తేదీ గురువారము నాడు జరుగును.

శ్రీ బచ్చు జగన్నాథదాసుగారి విడుదల

మదరాసు, నవం 16:—

శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు ఎం. ఎ, బి. ఎల్. అడ్వకేటు మదరాసునగరం విడచిపోరాదను షరతుపై 3 నెలలు విడుదలచేయబడిరి. జబ్బుగ నున్నందున వారు ప్రస్తుతం జనరలుఆస్పత్రిలోనే యున్నారు.

ఏ. ఆర్. పి. సైరెన్ పెన్షు

మదరాసు, నవంబరు 17:—

నగరమున గల ఏ. ఆర్. పి. బాకాలన్నిటి పెట్టు రేపు 18 వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగును. ప్రజలు ఎట్టిచర్య గయికొన అవసరము లేదు.

రాకపోకలు

మదరాసు, నవంబరు 17:—

శ్రీ యం. సి. టి. యం చిదంబరంచెట్టిగారు నిన్నరాత్రి బెంగుళూరు వెళ్లిరి.

రైల్ ఆవరణలు శ్రీ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు కోయంబత్తూరు నుండి నిన్న చెన్నపురికివచ్చిరి.

భారత ప్రభుత్వంవారంచేత యిప్పటికి 15 యేండ్లనుంచి వెండిని జాగ్రత్తగా పట్టుకొని వస్తుండిరి. ఇప్పుడు యుద్ధంగూలంగా వెండిధర పెరగటంలో నిక్కలు తీరినవు. ఇప్పుడు వెండి ఖరీదు ఖరారు వెండిరూపాయిలో వెండితో సమానమైంది. వెండి నుద్దచేసి అమ్ముకొనేవారికిన్ని మంచిలాభాలు రావచ్చు. ఇకముందుమాత్రం అది సంభవించదు. ఇప్పుడు వచ్చేలాభాన్ని వదిలేసి కొనేటట్లైతే అందువల్ల నిలిగే నష్టానికి భారత ప్రభుత్వ బాధ్యత యేమిన్ని ఉండదు. వెండిని నాణెముల రూపములో నిలవచేసేబారు దాని విలువకు టంకసాలను పంపటానికి బదులు, దాన్ని కరగించి ముద్దగా అమ్ముకోటానికి గాని అనంతరం వ్యవధినియ్య నవసరం లేదని పై విధంగా నిర్ణయించిరి

రష్యాయుద్ధం:

స్టాలినుగ్రాడువద్ద జర్మనుసేనకు నిరోధము

టాంకులయుద్ధ ప్రస్తావనలేదు

కాకససులో జర్మనుసైనిక నష్టం

మాస్కో, నవంబరు 17:—

స్టాలినుగ్రాడు ప్రాంతంలో జర్మనుసేనలు అనేకపర్యాయములు దండెత్తివచ్చెను. అనేకపర్యాయములు వెనుకకు తరిమివేయబడెను.

రెండుదినములక్రిందట జర్మనుసేనలు ఆక్రమించియున్న ఒకవరుస ప్రదేశములలోనుండి జర్మను లిప్పుడు వెనుకకు తరిమివేయబడిరి. నేటిదినం జరిగిన యుద్ధములో 1500 మంది శత్రుసైనికులు నష్టమైరి. 8 శత్రువిమానాలు పడగొట్టబడెను.

స్టాలినుగ్రాడుకు వాయవ్యభాగంలో 120 మంది శత్రుసైనికులు నష్టమైరి. 4 శత్రువిమానాలు పడగొట్టబడెను.

టాంకులయుద్ధ ప్రస్తావనలేదు

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ప్రస్తుతం స్టాలినుగ్రాడులో జరుగుచున్న యుద్ధమునుగూర్చిన వార్తలలో టాంకుల విషయమై ప్రస్తావింపబడుటలేదు. టాంకులు పనిచేయుటకు వీలులేనంతగా మంచు ఆవరించుటలేదు. జర్మను సేన పెద్దపటాలములుగాను చిన్నపటాలములుగాను కూడా దండెత్తివచ్చుచున్నది. సాధించేవిజయం స్వల్పం, పొందేనష్టం పెక్కువ. గత 24 గంటలలోను జర్మనులు నందుకు సాగిపోయినదేమియు లేదు.

ఒకచోట ఒక శత్రుపటాలం వెనుకకు తరిమివేయబడెను. రష్యనుఫిరంగులు తీవ్రముగా కాల్పబడుటవల్ల జర్మనుసేనలతో నిండిన 3 లారీలు ధ్వంసమైనవి. ఒక పెట్రోలుడిపో తగులబడెను. శత్రువులఫిరంగి కూటములకటి ధ్వంసమైనది. వాయవ్యభాగంలో శత్రుసైనికుల బారాకాసులు ధ్వంసమైనవి.

టువాప్సేవద్ద జర్మనునష్టము

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

గత 21 దినములలోను టువాప్సే వద్ద జరిగిన యుద్ధములో జర్మను సైనికులు గానిరు మేనియను సైనికులుగాని 15 వేల మంది మరణించిరి అనేక శత్రుపటాలములు పటాపంచలు చేయబడెను. 300 మంది శత్రుసయినికులు సంహరింపబడిరి. 5 శత్రువిమానాలు పడగొట్టబడెను. దక్షిణముగా నున్న నవరోసిస్కునుకూడా రష్యనులు అరికట్టుచుసే యున్నారు.

టువాప్సేవద్ద రష్యను విమానాలు బాంబులు వేయుటవల్ల 16 జర్మను మోటారు శకటములు ధ్వంసమైనవి.

నాల్చికువద్ద

నాల్చికునకు ఆగ్నేయముగా జర్మనులు వెనుకకు తరిమివేయబడుచున్నారు. నాల్చికునుండి గ్రాజనీ కిరసనాయిలు గనులకు త్రోవకలదు. వల్చికునుండి ఆర్జోనికిజేరకు రస్తాకలదు. తూరస్తామీదుగా టిస్లిస్కుపోవచ్చును. అందువల్ల నాల్చికునుండి జర్మనులు ముందుకురాకుండా రష్యనులు అరికట్టి వెనుకకు తరిమివేయుచున్నారు.

పొలోట్కపురంగములో జర్మనుసేన ఒక గ్రామమును పట్టుకొనుటకై దండెత్తివచ్చెను కాని, చాలా సైనికనష్టముతో వెనుకకు తరిమివేయబడెను. ఒక జర్మను కాల్బలపటాలము రూపుమాపబడెను.

డార్లను అభిప్రాయాలు నా అభిప్రాయాలు కావు

మార్షలు వెటేను ప్రకటన

లండను, నవంబరు 17:—

"అడ్మిరలు డార్లను తెల్పే అభిప్రాయములు నావి కావు, నేను చెప్పినవిశాపు" అని మార్షలు పెటేను అడ్మిరలు డార్లను ప్రకటనను ఖండిస్తూ ఒక ప్రకటనజేసిరి.

స్టేటుకార్యదర్శి టూనిస్ ప్రయాణం

స్టాకుహోం, నవంబరు 17:—

మార్షలు పెటేను ఉత్తరువునొంద స్టేటు ప్రధాన కార్యదర్శి అడ్మిరలు స్టేటను నిన్న ట్యూనిసుకు విమానంలో పోయినట్లు విచిత్రవార్త తెలుపుచున్నది.

ఉ. ఆఫ్రికాకు శాసనసభ

లండను, నవం 17:—

అడ్మిరలు డార్లను మార్షలు పెటేను పేరుతో ఫ్రెంచి ఉత్తరాఫ్రికా హైకమిషనరయిన తనకు సహాయం చేయటానికొక శాసనసభను నిర్మించినట్లు మరాకో రేడియో వార్త దెల్పినది.

అడ్మిరలు డార్లను హోదా

లండను, నవంబరు 16:—

బ్రిటిషు పత్రికలు అడ్మిరలు డార్లను హోదాను గురించి చర్చించుచు ఫ్రెంచి ఉత్తర ఆఫ్రికాలో ఆయన నాయకత్వం వహించవలసివచ్చినది కేవలం మిలిటరీ కారణాలచేతనన్నిన్ని, యికముందు రాజకీయంగా చేసే నిర్ణయాలు లేవింగా ఉండాలో నిర్ణయించటంలేదన్నిన్ని వ్రాసినవి.

ఆవిష్కరించిన పత్రికల పునఃప్రచురణ

మద్రాసు, నవంబరు 17:—

ఇండియను ఎక్స్‌ప్రెసు ఆఫీసులో ఇండియన్ ఎక్స్‌ప్రెసు సంపాదకులు శ్రీ రామనాథ్ గోయంకాగారి అధ్యక్షతను నిలిపివేసిన పత్రికల సంపాదకులు నేడు సమావేశమై అఖిలభారత పత్రికా సంపాదకుల సమావేశం తీర్మానములపై మద్రాసు ప్రభుత్వంవారు చేసిన ఉత్తరువులను ఆచరణలోకెట్టి వాని ఫలితమును దెలుసుకొనుటకై మరల పత్రికలను ప్రారంభించుటకు తీర్మానించిరి.

అస్తమల సమ్మేళనము, టాయిలెట్ వస్తువులు, టించరులు, ఐకిక వస్తువులు కిరుల్కుతో చేయుట నేర్పుకొనుము. ఉదిక్షణము వివరములు పంపబడును. రు. 0-1-6 స్టాంపుతో వ్రాయుకొనుము.
AMBIKA CHEMICAL CO.,
Cranganore, Cochin.

బహిష్టు— పరిహారంవల్లనైనా, నెలలుకరలడిగా నిలిచిపోయినచో 'ఋతూరి' (రిజనర్తు) గ్యారంటీగా వాసికుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేయుచున్నది. సంతానసిద్ధికికూడా పని చేస్తుంది. రూ. 3/- (పోస్టేజితో కలిపి).
Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Chenditolla (Russa), Tollygunge
CALCUTTA.

మదనకామేశ్వరలేహ్యం
A WONDER MADAN KAMESWAR LEHYAM
P. C. A & CO. PERIDEPI
మేహము, నిత్యాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలిశీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును, 2 డబ్బీలు ఖాలుసు. 20 తులముల డబ్బి రు. 1/8 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా.

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
స్థాపితం: 1897. హెడ్డాఫీసు: బొంబాయి.
కావలెను
తక్కువ ప్రీమియంరేట్లు, పోడిమిమైన నిర్వహణం, ఖచ్చితమైన మదింపుకు ప్రసిద్ధికెక్కిన యీ కంపెనీ తరఫున జీతము, అలవెన్సులపైన జిల్లా ఆర్గనైజర్లు, ఏజంట్లు కావలెను.
ఈ కంపెనీచే జారీచేయబడిన పాలసీలు శత్రుచర్యల వల్ల కలుగు మరణాపాయముకు రక్షణ నొసగును. పాలసీహోల్డర్లు అధికంగా ప్రీమియం చెల్లించకుండ ఏ. ఆర్. పి. తదితర పౌరరక్షణకార్యాలలో పని చేయవచ్చును.
వివరాలకు వ్రాసుకోండి:—
బ్రాంచి సెక్రెటరీ,
ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
నెం 19, రామస్వామిపిళ్ళ, త్యాగరాయనగర్, మద్రాసు.

"BANDHAN" Regd.

సంతాన నిరోధానికి

తాత్కాలిక, సంతాననిరోధానికి యిది నమ్మకమైన మందు. ఋతువులకు అతరాయం కల్గించదు. ఒక్క సంవత్సరానికి మూడు మాత్రలు చాలు. వెల రు. 2-8-0 పోస్టేజి వేరు. f 2-65

LAKSHMI PHARMACEUTICAL WORKS,
Chamberlain Road, LAHORE.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
టోటలాగు ఉచితము.

సంభోగశక్త్యావళి (తెలుగు)
శుక్లనష్టము, ధాతువృద్ధి, ఇంద్రియ పుష్టి కలిగించును. ఇంకను అనేక గుప్తములు అనుభవయోగములు గల గ్రంథము 100 పేజీలు గలది. స్త్రీసంభోగం నవమన్మథం పేర్పక్తి అనుభవ చికిత్సలు పైపూతలు 1-0-0, పోస్టుఖర్చు రు. 0-7-0.
రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కావ్వేటినగరం (చిత్తూరుజిల్లా.)

బహిష్టు, గర్భము కారణములే నైనను 4, 5, మాసములలో నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గవర్నమెంట్ రిజిస్టర్డు, నిశ్చయమైనది. వెల రు. 2/- పోస్టేజి 0-8-0
సంతాన నిరోధము "పర్యాప్తి" గవర్నమెంట్ రిజిస్టర్డు గర్భము రాదు. ఆరోగ్యమును, చెరపక నక్రమ ప్రాణమును కాపాడును. శాశ్వతమూ నుండుటకు రు. 3/- తొలి కొరకు రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడ్డ.
KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta.
Phone South 308

సరసుల బలహీనత ధాతునష్టము మలబద్ధము నీరసము
ఈశ్వర్
రత్నపురుష తైలం
నే సేవింపుడు
అందరి కెమిస్టుల దగ్గర దొరకును.
ఈశ్వరఫార్మసి, పో. బా. 127.
మదరాసు.

అసమానమైన
రేడియం ఎమరి
RADIUM EMERY SUPERFINE QUALITY
రేడియం ఎమరీ
తగిన గ్రేడు
గ్రేడు నంబరులో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 204 మెష్ పట్టుటకు యీయబడును. ఇది లైసు మిల్లులు, పిండిమరాలు, ఎమరీ పేపరు, ఎమరీ వస్త్రము తయారు చేయుటకు, గ్రైండింగ్ పిట్స్, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యిలెక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగ్ మొదలైనవాటికి నుపయోగించును. పోల్ ఏజంట్లు:—
ఆనంద బ్రదర్స్,
గోరి టవర్స్ (హైదరాబాదు సంస్థానం)
మరియు
సౌత్ ఇండియా కార్బొరేసను
(మద్రాస్) లిమిటెడ్,
ఎంకూరు వీరాస్వామిట్టి, సెలవాడి.

రాయలసీమలో క్షామపరిస్థితులు

కోవెలకుంట్ల తాలూకాలో వంటలనాశనం

(మా విలేఖరులవద్దనుండి)

కోవెలకుంట్ల, నవంబరు 15:— కోవెలకుంట్ల తాలూకా యందంతటను జూన్, జులై నెలలలో వర్షము పడనందున ముంగారి పైర్లు వేరుశనగ, కొర్ర, ఆరక, ముంగారు పత్తి విత్తనము వేయలేదు. ఆగస్టు సెప్టెంబరు నెలలలో పడిన కొద్దిపాటి వర్షమునకు రైతులు వేరుశనగ, కొర్ర, ఆరక, పత్తి, జొన్న మొదలగు పైర్లు వేసిరి. పైర్లు వేసి రెండు నెలల పగుసైదు రోజులైనప్పటికి యింతవరకు వర్షమే పడలేదు. వేసిన పైర్లు అన్నియు బొత్తిగా యెండిపోయినవి.

రైతుల దుస్థితి

గోగుచుట్టుపై రోకటి పోటన్నట్లు పోయిన సంవత్సరం కూడ ఈతాలూకాలో తీవ్రమైన కౌటికము సంభవించియుండెను. ప్రభుత్వమువారు కిస్తీలు వాయిదా వేయడమే గాకుండ కొన్నిగ్రామములకు ఫూర్తి రెమిషనున్ను, సగమున్ను, పాతికయు నుశస్తు రెమిషను యిప్పించియుండిరి. ఈ సంవత్సరము అసలు పంటలే లేవు. గ్రామాదులలో పశువులకు మేతలేక పశువులన్నియు శుష్కించిపోవుచున్నవి. పోయిన సంవత్సరము కూడా ధాన్యము పండనందువల్లను యీ సంవత్సరము అసలు పండే సూచనలు లేకపోవడమువల్లను గ్రామములలో ధాన్యము నిలువలేనట్లు తెలియుచున్నది. తినుటకు ధాన్యము లేక బీదజనులు యెంతోమంది కష్టపడుచున్నారు.

ధాన్యం దొరకడములేదు

చుట్టుపట్ల గ్రామాలలోని బీదలైనులు, కూలీలు సుంపులు, సుంపులుగా కోవెలకుంట్ల పురమునకు ధాన్యముకొరకు వచ్చుచున్నారు. కాని వారికి కొనుటకు ధాన్యము దొరకడములేదు.

అనంతపురంజిల్లాలో కాలపరిస్థితి

నవంబరు 14:— ఈ సంవత్సరం వర్షాభావమువల్ల జిల్లాపరిస్థితులు బాగు లేవు. ధర్మవరం, బుక్కపట్నం, పరిగి, హిందూపురం మొదలగు కొప్పు కొప్పు చెరువులన్నీ ఎండిపోయినవి. ధర్మవరం చెరువు క్రింద బ్లయినను పంటను సాధించవలెనని ప్రయత్నించుచున్నారు. కాని కొంచమైన వర్షము కురియనిచో వారిప్రయత్నములు ఫూర్తి ఫలించు ఆశ తక్కువ మెట్టభూములలో కూడ అనేక ప్రదేశాలలో పంటలు ఎండిపోయినవని తెలిసినది. జిల్లాకలెక్టరుగారు పరిస్థితులను శ్రద్ధగా పరిశీలించుచున్నారు. ఉరవకొండ ప్రాంతమున రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించి కూలీలకు పని కల్పించినారు. అచట దినమునకు వెయ్యిమంది కూలీవారు పనికివచ్చుచున్నట్లు తెలియుచున్నది. ఇంతలోనే ప్రభుత్వసభ్యులు జె. బి. ప్రాగారు ఇచటిపరిస్థితులు స్వయముగా తెలిసికొనుటకు వచ్చెదరనికూడ తెలిసినది.

ఆహారపదార్థములు ఇతర జిల్లాలనుండి తెప్పించి అమ్ముటకు ఇచట సెంట్రలీడిపో ఒకటి స్థాపించుటకు ప్రయత్నించుచున్నారు.

కడపజిల్లాలో పైరులస్థితి

కడప, నవంబరు 15:— పైరుల పరిస్థితులు రైతులకు ఆందోళన కలుగజేయుచున్నది. వ్యవసాయమునకు ఉపకరించు నీటి ఆధారములకును, పైరులకును జరూరుగా వాన కావలసియున్నది. చెరువులు ఆధారము క్రిందనుండు పరిపైరులకు మిట్ట పైరులకును నీరు తక్షణము కావలసి యున్నది. ప్రొద్దుటూరు తాలూకాలో కొఱ, ఆరక, పత్తి, వేరుశనగ, జొన్న పైరులు చాలా నిరాశగా ఉన్నవి. జమ్మలమడుగు తాలూకాలో ఆరికపైరు ఎండిపోవుచున్నదని కడప కలెక్టరు గారైన శ్రీయస్. రంగనాథన్, ఐ. సి. యస్. గారు, గత వారము జాతావర్షపరిస్థితులపై ప్రభుత్వమువారికి తెలిపిరి.

వర్షాభావమువల్ల ఆహార పదార్థముల ధరలు విపరీతముగా పెరుగుచున్నది. మూడు దినములనుండి గూపాయకు ౫॥ పడి రాగులు. ఈదినమునుండి తెల్లజొన్నలు రూపాయకు ౫¼ పడి వంతున అమ్ముబడుచున్నవి. బియ్యం ధర విపరీతముగా హెచ్చుచున్నది.

కిరసనాయిల్, చక్కెర, ఈ రెండున్ను, జిల్లా కలెక్టరుగారు నిర్ణయించిన ధరకు రేషన్ లద్వారా ప్రజలకు లభింపజేయబడుచున్నవి.

ధర్మవరం తాలూకాలో పంటలు ఎండిపోవుచున్నవి

ధర్మవరము, నవంబరు 14:— ఈయేడాది చెఱువులో నీరు బొత్తిగా నింకిపోయి దాదాపు రెండువారములు గడుచుచున్నవి. ఓకిటోడు ఏ ఒక పనులు వాన మహోదయులకు విన్నవించుచున్నారు.

సంపాదకలేఖలు:

కిరసనాయిలు సప్లయికొవన్లు

ఆంధ్రపత్రికాధిపతులకు,
అయ్యా!

మదరాసు కలెక్టరు శ్రీ మోరిసుదొర వారు మట్టినూనె సరఫరా విషయమొక ప్రణాళికను తయారుచేసి ప్రతియింటిలోను ఇంటి యజమానులకు మాత్రము ½ సీసా నూనె నిప్పించుటకొక కూపను ప్రసాదించియున్నారు. ఆ కూపనులు గుడిసెలలో కాపురముండు వారికు కూడా వచ్చినవి. కాని అడ్డా యిచ్చువారికి రానే లేదు. అందుకు కారణములను తొలగించి అందరికి అందు ఆ అరసీసా నూనె లభించునట్లు చేయవలెనని నా మనవి.

యింతేగాక ఈస్కీమును అవధికారవర్గమునొక దానిని నిర్మాణంచేసి శ్రీ ప్రభుత్వమువా కీ విషయమును వారి పరం చేస్తే బాగుంటుందని నానమ్మకం.

బుర్రావేంకటసాంచారయ్య, ఎం ఏ.
మాంబళం, మద్రాసు 14-11-42

ధాన్యం నిలవచేసిన వర్తకులకు శిక్ష

మార్కాపురం, నవంబరు 13:— మొన్నటి దినమున స్థానిక సబ్ డివిజనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రీటు శ్రీ యన్. కృష్ణస్వామి బి ఏ బి యల్. గారు దేశరక్షణచట్టము 81 (4), 81 (2) ఎ రూలు క్రింద నియమించిన ధాన్యము కన్నలైసెన్సు లేక యెక్కువ నిలవయుంచిరనే నేరము మీద కంభము నాస్తవ్యులైన శ్రీ అన్నా బసవయ్య, భూమాపిచ్చయ్య లకు చెరి వకరు 20/- లు జరిమానాయు జరిమానా చెల్లించని యెడల చెరి రెండువారములు కఠిన శిక్షయు, అదే గ్రామమునకు చెందిన శ్రీ జన్నాది కేశవయ్య గారికి పై చట్టము క్రిందనే రు 60/- లు జరిమానాయు, జరిమానా చెల్లింపని యెడల 2 మాసములు కఠినశిక్షయు విధించుచూ తీర్పు చెప్పిరి. ముద్దాయిలు తమకు కంట్రోలు ఉత్తరువులు తెలియవనిరి. వారివద్ద పట్టుకొన్న ధాన్యము నాపాసు చేయుచు మేజస్ట్రీటుగారు ఉత్తరువులు చేసిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ మాచర్ల వెంకటరావుగారు

నిడుబ్రోలు, నవంబరు 13:— పొన్నూరు ఆర్యవైశ్యులలో ప్రముఖులును వ్యాపారవాణిజ్యములను శ్రీ॥ శ్రీ॥ మాచర్ల వెంకటరావుగారు వారి స్వగృహమందు స్వర్గస్థులైరనితెలుపుటకు విచారపడుచున్నాము. వీరి వయస్సు 22 సంవత్సరములు. సానుభూతి తెలుపుటకు హిందూపరనాలయము నేడు మూసివేయబడెను.

కూడ పడలేదు. ఈ చెఱువుక్రింద బావుల స్థితిగూడ ఇట్లేవున్నది. కాన రమారమి 2 వేల యెకరములకు మించిన పరిపాలనము చూచుచుండగనే యెండిపోవుచున్నవి. ఇట్టి పదేశము లపుడే యెండినవి. ఈతూరుందుగ మంచివానలు పడి చెఱువుకు 3 నెలల నీరువచ్చుటచే రైతులు వర్షాకాలమున్నదను ధైర్యముతో ఢిల్లీబోగాల పైర్లు హెచ్చుగాపెట్టి చాల వ్యయముచేసి యుండిరి. పైర్లుమాత్రము చాల బాగుగనుండినవి. అట్టివి తేమకన్నుల యెదుటనే ఒక పరువర్షము కూడ పడక యెండిపోవుచుండగా చూచుచున్నారు. పంటలు పోవుటచే నించుమించు 3 లక్షల రూప్యముల పంట నష్టమైనట్లు లెక్కింపబడుచున్నది.

జిల్లాకలెక్టరు తనిఖీ

నిన్నటిదినము జిల్లాకలెక్టరు శ్రీ రామచంద్రనుగారు (ఐ. సి. ఎస్.) ఎండిపోయిన పొలములు చూచివచ్చిరి. ఇచటనేకాక యీ తాలూకాలో నాగసముద్రము, గంగసేపల్లె, మేడాపురము మొదలగు గ్రామముల చెరువుక్రిందగూడ పంటకు సిద్ధముగా వచ్చిన పైర్లన్నియు నెండిపోయినవి. చేల పైర్లకుకూడ నీజేగతి పట్టివచ్చునని అటు మెట్ట పైర్లును ఇటు మాగాణిపైర్లు లేపుచుటచే నందు జనులకు తిండి, పశువులకు మేత యెట్లు లభించును, అనునది గొప్పసమస్యగా నేర్పడినది.

ఆంధ్రమహాసభ కార్యదర్శి ప్రకటన

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి తేరుమల్ల రామచంద్రరావు ఎం. ఏ., బి. యల్ గారు ఈవిధముగా వ్రాయుచున్నారు:—

రాయలసీమలో పోడు ప్రారంభమగుచున్నట్లు పత్రికలలో పాఠకులు చూచియుందురు. తుంగభద్ర మున్నగు రాయలసీమ ప్రాజెక్టులు నిర్మింపబడుటకు అచ్చట కలవు ప్రతిబంధకమగునేగాక. ఆంధ్రరాష్ట్రాభివృద్ధికు ఈప్రాజెక్టు రావు. కలవు పనిగానైనను ప్రస్తుతము తుంగభద్రప్రాజెక్టు తాలూకు కాలువలను త్రవ్వింపవలెనని ఆంధ్రమహాసభ కార్యవర్గమువారు ప్రభుత్వమును కోరినారు. వారు పనులగుట్టెంచుట కంటు పనిమేలు.

కలవు లేని ఆంధ్రజిల్లాలు మా తెల్లగువ తేమసోమ్యులను కొంత మానుకొనియైనను రాయలసీమలను మన రాయలసీమ సోదరులకు తత్కాల సహాయమును గావింపుడని ఆంధ్ర మహోదయులకు విన్నవించుచున్నాము.

ఉష్ణదేశాలలో వాడటానికి ప్రత్యేకంగా తయారుచేయబడినది
"రిలయన్స్"
గ్యారంటీ రోల్డుగోల్డుకేసు, మాయని ఉక్కు బ్యాండుసల్ఫేతిగడియారం. పైన పేర్కొన్న స్టైలు పైనున్న ప్రత్యేకకాలరు గడియారమును రుమ్ము, చెమటనుండి కాపాడును. పరిగా కాలం చూపును. 15 జూయల్సు, లివర్ మూమెంటు.
రెండు సంవత్సరాలు వ్రాతపూర్వకంగా గ్యారంటీచేయబడును. సాదా డయలు రు. 50
Orr & Sons Ltd
MADRAS, OOTACAMUND, RANGOON.
POST BOX No 317 MADRAS

పిల్లలకు సంజీవి. గోపాల్పు పొడిసః—పిల్లలకు గల్గు జ్వరములు. జ్వరవిళ్ళలు, అజీర్తి, వాంతులు, విరోచనములు, కడుపుబ్బరము, పాలుత్రాగకుండుట, త్రాగినపాలు కక్కుట, యెండిపోవుట, గర్భకుహరిగి శాల్పు సన్నగిలుట, కడుపునొప్పి, అగ్నిమాంద్యము, అనుపద్రవిరోచనములు నివారించి బ్రీవులను మిచ్చునది. 1 బా॥ రు. 1 9-0, ½ బా॥ రు. 1-0-0, 1 డ్రాం రు. 0-5-0.
అంటువ్యాధుల కమృతము. గోపాల్పు అంబరు విల్సు:—సన్నుగు కరిసేహము, బొక్కనాళి కంఠమాల, కీళ్ళనవాయి, రాచపుండు, మేహరణములు, గర్భరణములు, మేహపాడ, బొబ్బ, బుడిపి, మేహపొలి, గారుళ్ళు, గనేరియాలకు నిస్తులియము. 4 నంబర్లు గలవు. నం 1 రు 5 మాత్రలు రు. 25/-, నం 2 రు 7 మాత్రలు రు. 25/-, నం 3 రు 10 మాత్రలు రు. 25/-, నం 4 రు 75 మాత్రలు రు. 25/-
DHANVANTARY OUSHADHALAYA, Bezwada.
Kaviraj A. S. RAO.

రసాయనములు
కాస్టిక్‌సోడ, కాస్టిక్‌పొటాష్, బోరాక్సు ఏసిటేట్, బోరాక్సు లెనోటేట్, హరతి కర్పూరముపొడి, కార్బన్ బ్లాక్, ఆయిల్ పెప్పర్‌మెంటు, మెంథాల్ క్రిస్టల్, శుద్ధ టర్పెంటైన్, రోజిన్, క్రీసోట్ ఆయిల్, టర్కిరెడ్ ఆయిల్, డిస్‌యిన్‌ఫెక్టెంట్సు, ఆంటిమని ఆక్సైడ్, బొగాక్సు, సోడ్‌స్టోన్ పౌడర్ వగైరా దొరకును.
మీరు యింకోచోట కొనుటకు ముందు మావద్ద విచారించండి.
SWAIKA CHEMICAL & MINERAL CO., LTD.,
28A, POLLOCK STREET, CALCUTTA.
Phones—Cal, 6171—72 (2 lines). Telegram—"PADLOCK"

ప్రశస్తమైనవి, నమ్మకమైనవి
ఆయుర్వేద ఔషధములు
ఎచట లభించును?
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.



1492-1942

కొలంబస్ అమెరికాను కనిపెట్టిన ఈ నాలుగున్నర శతాబ్దముల నుండి క్రొత్త ప్రపంచములోని జనులు మానవస్వాతంత్ర్యము కలిగిన దేశమని భావించుచున్నారు. ఒక శతాబ్దమున్నర నుండి వచ్చుచున్న పరిపాలనావిధానము ప్రతి వ్యక్తికి స్వాతంత్ర్యము స్వేచ్ఛ ఉండవలయుననే విషయమును తెలుపుచున్నది.

ఈ ప్రాథమిక స్వాతంత్ర్య హక్కులను విశదీకరించుచు, యుద్ధ ఉద్దేశ్యము ఈ హక్కులను రక్షించుటయే నని తిరిగి వారి అధ్యక్షులు ప్రకటన చేసియున్నారు.



ప్రపంచ మంతటా మానవ స్వాతంత్ర్యమును స్వేచ్ఛను నాశనము చేయదలచిన శత్రువులను దేశములను ధ్వంసము చేయుటకు అమెరికా సంయుక్త రాష్ట్రములు వారి సైనిక బలములు ఇండియాలో ఉన్నవి.

అమెరికా మానవ స్వేచ్ఛకై పోరాడుచున్నది

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికావారి ప్రకటన.

ఉచితము! ఉచితము! ఉచితము!

6 గుళ్ల రివాల్వర్లు
లైసెన్సు
అవసరము లేదు

ఆటోమాటిక్ రిపీటర్

దొంగలను, అడవిమృగములను బెదిరించు ఆటోమాటిక్ రిపీటరు. పట్టికట్టము లే ఆరుప్రయోగములు ప్రేలును, నిజమైన రివాల్వరువలె బ్రహ్మాండమైన ధ్వని చేయును, ప్రేల్చుచున్నను రక్షణ వచ్చును. అడవిమృగములను, పక్షులను బెదిరించుట కుపయోగపడును. లైసెన్సు అవసరములేదు. ఉచితముగా 35 గుళ్లతో సహా నెం. 7777 వెల రు. 4/8/- ఉచితముగా 45 గుళ్లతో నెం. 8888 వెల రు. 5/13/- ఉచితముగా 55 గుళ్లతో నెం. 9999 వెల రు 6/8/- వేరె వెయ్యిరుగుళ్లు రు. 1/- బెల్టు, కేసు రూ 1/8/- నూనె రూ. 0-6-0 పోస్టేజి అధికము.

ఉచితము పతి పిస్టలుతోను మా లండన్ న్యూస్లెటర్ ఒక నెలలం, ఒక పాస్పీ మ్యూజ్ నేలిగడియారం ఉచితంగా యివ్వబడును. ఒకసారి రెండు పిస్టలులను కొనువారికి మూడు పాస్పీ "మ్యూజ్" రిస్టువాచీలు, 3 మంచి లండన్ న్యూస్లెటర్లు, పోస్టేజి ఉచితము. 5 (2-94)

AMERICAN PISTOL SUPPLIERS
LAHORE. (A. Pt. M) P B. 232

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, నవంబరు 17:—
(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోసాంక్షిప్తంగను)

క్రొత్తరకం మెషిన్ పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	46-8 0	47-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి వెల చెక్కురకం		103-0-0
ఎక్సెలర్	104-0-0	105-0-0
టెంకాయనూనె 88 పౌనులుగల డబ్బా 1-కి	15-4-9	15-8-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుసెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	155-0-0	160-0-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 17:— 12-30 గం.

పవరను 1-కి	(టోకుధర)	47-4 0
పవరను 1-కి	(చిల్లరధర)	47-8-0
పెట్లా బంగారు	(తులం)	64 0-0
గోల్డుమూసా తులము 1-కి		63-10-0
నీమ వెండి తులము 100-కి	(రెడి)	107-0-0
బాసు వెండి	,, (వాయి)	
వెండి తులం	1-కి	1-2 0

సింహళపు వంటలు

కొలంబో, నవంబరు 16:—

కొబ్బెర నేటిసరాసరి ధర 5 హండ్రెడ్ వెయిట్ల బారువ 1-కి రూ	59/00
కొబ్బెరనూనె హండ్రెడ్ వెయిటు తెలం రూ.	21/00. (అ. ప్రె.)

అసాంలో మతాధిపతి అరెస్టు

శ్రీ ప్రకాశ్‌గారి విడుదల

కలకత్తాలో ఇండ్లసోదాలు

(అసోసియేటెడ్ ప్రెస్)

గౌహతి, నవంబరు 16:—

అసాములో జొరహాటు జిల్లాలో గరమూరు సత్రమఠమును నొక మఠమున్నది. అసాములో యిది మిక్కిలి గొప్పమఠము. అసాము రామ్రాములో పెక్కుమందిహిందువులు యీ మఠము శిష్యులు. శ్రీ మత్పరమహంస కృష్ణకాంతి దేవగోస్వామి మన స్వాములవారి రిపుడీ మఠమునకు అధిపతిగా నున్నారు. జొరహాటుజిల్లా కలెక్టరు దే॥ర॥చట్టము ప్రకారము వుత్తరువు చేసినందున పోలీసువారు యీ స్వాములవారిని అరెస్టుచేసి జొరహాటు జయిలుకు తీసుకొనివచ్చిరి. ఈ మఠములోనున్న తుపాకులు మొదలైన ఆయుధముల నన్నిటిని పోలీసువారు వశపరచుకొనిరి. ఈ స్వాములవారి మతాధికారికి నేడు తన అనుమతిలేకుండ గరమూరు త్రము పరిహద్దులను వదలిపోకూడదని జిల్లా మేజస్ట్రేటు వుత్తరువు చేసెను. అసాములో యిటువంటి మఠములు చాలకలవు. వీటికి పత్రములు పిలిచెదరు. అవి తపస్వుల ఆశ్రమములవంటివి.



చరఖాసంఘం కార్యదర్శి అరెస్టు

లాహోరు, నవంబరు 16:—

భారతస్వేచ్ఛకు అసోసియేషను వారి పంజాబు రాష్ట్రీయశాఖ కిపుడు కార్యదర్శిగా నున్న ఎస్. సోహన్‌లాలుపోబేరిగారిని పోలీసువారు నేడు లాహోరులో డి. ర. చట్టము 129 వ సెక్షను ప్రకారము అరెస్టుచేసిరి.

పవెన్సా కళాశాల విద్యార్థులకునోటీసు

కటకు, నవంబరు 15:

కటకులో రవెన్సా కాలేజి అధికారులు ప్రకటించిరి.

"కటకులో రవెన్సా కాలేజీకి చెందిన విద్యార్థుల వసతిగృహములలో వసింపగోరి విద్యార్థులు విధేయతతో ప్రవర్తించుటకు వీలుగా నుండుటకు వారదనముగా యిర్రూపాయలను సెక్యూరిటీ ధరావతునిమిత్తం చెల్లించవలెను. వారు విధేయతగా ప్రవర్తించనిచో యీ మొత్తమును కాలేజి అధికారులు వశపరుచుకొందురు."

శ్రీ ప్రకాశ్‌గారి విడుదల

కాశి, నవంబరు 16:—

భారత అసెంబ్లీసభ్యులు శ్రీ ప్రకాశ్‌గారిని డి. ర. చట్టము 26వ సెక్షను ప్రకారము కాశి జిల్లాజయిలులో డిటెనుగా నుంచిరి. శ్రీ ప్రకాశ్‌గారి తల్లిగారి పుడు ప్రాణాపాయస్థితిలో నున్నందున ఆమెను గూచుటకు నేడు మధ్యాహ్నము శ్రీ ప్రకాశ్‌గారిని జయిలునుండి వదలిరి.

సమష్టి జరిమానా

సంయుక్తరాష్ట్రములలో కాశి డివిజనులో బల్లియాజిల్లాలో బన్సదిహా తాలూకాలో 229 గ్రామములపైని కాశి డివిజను మేజిస్ట్రేటు సమష్టి జరిమానా విధించెను.

కలకత్తాలో ఇండ్లసోదాలు

కలకత్తా, నవంబరు 16:—

పోలీసువారు కలకత్తాలో నిన్న ఆరు స్థలములను సోదాచేసిరి. యిద్దరిని అరెస్టు చేసిరి. నేడు ఎనిమిది స్థలములను సోదా చేసిరి. కొన్ని వివరములను తెలుసుకొనుటకు నలుగురిని స్త్రీలను బ్రాంచి పోలీసు ప్రధాన కార్యాలయమునకు తీసుకొనివెళ్లిరి.

యుగంధరు పత్రికకు నోటీసు

కలకత్తాలో యుగంధరు అనుపత్రిక వెలువడుచున్నది. ఈనెల 4 వ తేదీని వెలువడించినదానిలో మిదునాపూరులోని స్థితిగతులను గూర్చి వక వ్యాసము ప్రకటింపబడెను. అది ఆక్షేపణీయముగా నున్నదను కారణమున ఆ పత్రికను రేపటినుండి మూడురోజులవరకు ప్రకటించగూడదని దొరతనమువారు నేడు ఆ పత్రిక ప్రింటరుకును పబ్లిషరుకును దే. ర. చట్టము ప్రకారము వుత్తరువును పంపిరి. ఇది మరల యీ నెల 20 వ తేదీని వెలువడును.

డా॥ అనసూయాబెన్ అరెస్టు

అహమదాబాదు, నవంబరు 14:—

ఎంబార్డోలీలో నిన్న శ్రీమతి డాక్టరు అనసూయాబెను గారిని మరియు స్త్రీలని దే. ర. చట్టముక్రింద అరెస్టుచేసిరి.

మునిసిపలు పాఠశాలకు నిప్పు

అహమదాబాదులో పాపూరోడ్డులో వున్న మ్యునిసిపలు స్కూలుకు నిన్నరాత్రి తూరోరో నిప్పుపెట్టిరి. రికార్డులును కర్రపాటాలును తగులబడెను. వెంటనే మ్యునిసిపాలిటీవారి ఫైరు యింజనును ఫైరుబ్రిగేడువారు తీసుకొనివచ్చి మంటలనార్పిరి.

అహమదాబాద లో మరల పోలీసుకాల్పు

నేడు అహమదాబాదులో మండవిసు వీధిలో వకగుంపు చేరినది. వారు పోలీసువారి మీద రాళ్లువిసిరిరి. పోలీసువారొకసారి వకరుపాకినికాల్చిరి. ఎవరికిని గాయములు తగులలేదు. మరి నాలుగుస్థలములలో కూడ పజలు రాళ్లువిసిరిరి. మూడు మ్యునిసిపలు పాఠశాలలమీదకూడ రాళ్లువిసరబడెను. వక పాఠశాలవద్ద పోలీసువారు ముగ్గురిని అరెస్టు చేసిరి.

మిల్లులవద్ద పికెటింగు

అహమదాబాదులో బట్టలమిల్లులు పనివారు పనిలోకి వెళ్లకూడదని బట్టలమిల్లుల కార్మికుల సంఘమువారు తీర్మానించినందున నేడు బట్టలమిల్లులవద్ద పికెటింగు జరిగినది. పోలీసువారు 20 మందిని అరెస్టుచేసిరి.

తెనాలి రైల్వే కేసు విచారణ

తెనాలి తాలూకాలో ఇండ్ల సోదాలు

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి, నవంబరు 15:—

తెనాలి రైల్వేస్టేషన్ పూరిపాసెంజరు తనులబెట్టిన కేసు 10-11-42 తేదీనుం స్పెషల్ మేజస్ట్రేటు కె. కేశవరావునాయుడుగారు, తిరిగి విచారణను ప్రారంభించిరి. ప్రాసిక్యూషన్ తరపున సబ్-మేజస్ట్రేటు సర్కిల్ ఇనస్పెక్టరు వగైరాలు సాక్ష్యమొసంగిరి. ముద్దాయిల తరపున క్రాసు పరీక్ష గావింపబడెను. నిన్నటితో ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యము పూర్తికాబడినది. ఉభయపక్షములవారు వారివారి వాదములను వినిపించిరి. ఈరోజు ముద్దాయిలను పర్తించినసాక్ష్యములను గురించియు తదితర ముఖ్యములగు విషయములను గురించి పర్యాలోచన గావింపబడెను. ముద్దాయిల నందరిని నేరమునుగురించి వారి అభిప్రాయములను తెలుపవలసినదిగా మేజస్ట్రేటుగారు ప్రశ్నించిరి. ముద్దాయిలందరు నేరము చేయలేదనియు తమ కేమాత్రము సంబంధములేదనియు జ్ఞాతిమూలకములగు స్టేటుమెంటులు దాఖలు చేసిరి. తిరిగి 20 వ తేదికి వాయిదా వేయబడెను.

తెనాలి తాలూకాలో ఇంటి సోదాలు

తెనాలితాలూకా పెదపాలెం కాపురస్తులు శ్రీ పుతుంబాక శ్రీరాములుగారియింటిని తెనాలి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆకునూరి వీరభద్రరావుగారు తమ సిబ్బందితో వెళ్లి సోదాచేసి అనుమానాస్పదములగు కొన్ని గ్రంథములు తీసికొనివెళ్లిరి.

తెనాలితాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చిట్టినేని అచ్చయ్యగారింటిని (ఈమని గ్రామంలో) తెనాలి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆకునూరి వీరభద్రరావుగారు తమసిబ్బందితో వెళ్లి సోదా గావించి అనుమానాస్పదములగు కొన్ని గ్రంథములు తీసికొనివెళ్లిరి.

రేపల్లె అరెస్టులు

నవంబరు 16:—శ్రీ. కొంగర సూరిశాస్త్రి (జర్నలిస్టు), శ్రీ. సూతక్కి వెంకటనారాయణ (హిందీప్రచారక్) గార్లు నిన్న ఉదయం రేపల్లెలో వారిఇంటివద్ద శ్రీ చందోలు సబ్‌ఇన్‌స్పెక్టరుగారు, శ్రీ. కొంగర సూరిశాస్త్రి గారిని పెద్దపులిపర్రలో శ్రీ. సూతక్కి వెంకటలో లరావుగారిని అరెస్టు గావించినారు. వీరు సబ్‌జైలులో వున్నారు.

కదిలిన పండ్లను గట్టిపరచి
నల్లబడి పాడయినపండ్లను తెల్లపరచి

రక్తస్రావము నాపి పయోరియా వ్యాధి (చీము జిగురు దుర్వాసన) నాశనము చేయగలదు

—: బాలాంజన్ డిపోవారు :—
ఔషధరాజము
భాస్కర్ బిట్టర్స్

చిరకాలానుభవమున రియూగుచేయబడి అనేకమంది కొనియాడబడుచున్నది.

సీసా 1-కి పోస్టేజి సహా రు. 2-4-0. 3 సీసాలు ఒకేసారి రు. 6-0-0.

డిస్ట్రిబ్యూటర్లు:-జగదీశ్ అండ్ కంపెనీ, కాకినాడ.

'ఆస్ప్రో'
'సీల్‌టైట్' ప్యాక్‌లు

ఇండియాలోని కోట్లకొలది ప్రజలు ప్రశంసించుచున్నారు

అధునికకాలపు బ్రహ్మాండమయిన వైద్య పరిశోధన ప్రతి కుటుంబమునకును ఎట్లు ఉపయోగపడును.

"ఆస్ప్రో" నిరపాయకరమయినట్టియు, శీఘ్రముగా గుణమునిచ్చునట్టియు; ఔషధమని ఇండియా అంతటను ప్రశంసింపబడినది. ఇది హృదయమునకుగాని కడుపునకుగాని హానిచేయదు. "ఆస్ప్రో" ఆరోగ్యకరమయిన "సీల్‌టైట్" ప్యాక్‌లో విడివిడి అరలలో ప్యాక్‌చేయబడినది. "ఆస్ప్రో" యొక్క "సీల్‌టైట్" ప్యాక్ దానికి చెమ్మ, తడి తగలకుండచేయును; అందువలన మీరు ప్యాకెటు చించువరకు అందులోని ఔషధగుణము పూర్తిగా అట్లే నిలిచియుండును. విడిగావున్న బిళ్ళలలో ఔషధగుణముపోయి మీ దేహతత్వమునకు అపాయము కలిగింపవచ్చును. "సీల్‌టైట్" ప్యాక్‌లో ప్యాక్ చేయబడిన "ఆస్ప్రో" బిళ్ళలు మీకు తాజాగా శుద్ధముగాచేరును: అవి తయారగునప్పుడు యెక్కడనుకూడ చేతితో తాకబడవు. వ్యాధి నివారణలో ఉత్తమమయినట్టియు, జ్వరమును తగ్గించునట్టియు, నొప్పిని నిలుపగలశక్తి సదా కలిగినట్టియు 8 బిళ్ళలు మీకు 1 అణాకు లభించును.

ఆస్ప్రో మలేరియా జ్వరమును రూపుమాపును: పోట్లను నొప్పులను శీఘ్రముగా నిలిపివేయును.

2 బిళ్ళలు మలేరియాను పోగొట్టును.
2 బిళ్ళలు తలనొప్పులను 5 నిమిషములలో నివారించును.
2 బిళ్ళలు జ్వరమును 10 నిమిషములలో తగ్గించును.
2 బిళ్ళలు చండ్లపోటును పార్శ్వపునొప్పిని తక్షణము ఆపును.
2 బిళ్ళలు నరములనొప్పిని అప్పుడే పోగొట్టును.
2 బిళ్ళలు మీకు హాయిఅయిన నిద్రనొసగును.
2 బిళ్ళలు స్త్రీల ఋతుశూలలను నివారించును.
2 బిళ్ళలను పుక్కిలించిన, గొంతునొప్పులను మాయముచేయును.
2-3 బిళ్ళలు వడిసెమునుగాని, ఇన్‌ఫ్లుయెంజానుగాని హతమార్చును.
2-4 బిళ్ళలు కీళ్లనొప్పులను. నరములమంటలను, కీళ్ళమంటలను పోగొట్టును.
అన్నిచోట్లను అమ్మబడును.

వెల—3 బిళ్ళలు అ 1. 30 బిళ్ళలు అ 10.

గొంతునొప్పులకు "ఆస్ప్రో"ను గంధూషముగా రీసుకొనుడు.

మోతాదులు: 1 బిళ్ళ 6 యేండ్లు పైబడ్డపిల్లలకు. ½ బిళ్ళ 3 మొదలు 6 ఏండ్లలోపు పిల్లలకు. పసిబిడ్డకూడ "ఆస్ప్రో"ను నిర్భయముగా సేవించవచ్చును.

డిస్ట్రిబ్యూటర్సు:—జె యల్ మారిసన్, సన్ అండ్ జాన్స్ (ఇండియా) లిమిటెడ్.
పో. బా. 258, బొంబాయి—ఫోను 30958 (బ్రాంచి ఆఫీసులున్ను) B110-TG

ఆస్ప్రో గుండెకుగాని కడుపుకుగాని హానిచేయదు

ప్రశంసాలేఖ

సరియైన నకలు

బందరు, 12-11-42.

మహారాజశ్రీ,

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ

శెక్రటరీగారి దివ్యసముఖమునకు—

రాళ్లభండి వెంకటలక్ష్మీనరసమ్మ వ్రాయు కృతజ్ఞతాపూర్వక అభినందనములు.

అయ్యా,

నా భర్తగారైన కీ॥శే॥ రాళ్లభండి పరబ్రహ్మశాస్త్రిగారు మీ కంపెనీలో పాలసీ పట్టా నెం. 12276 పొందిన 15-8-1942 స్వర్గస్థులైనారు. ఆ పట్టాతాలూకు క్లెయిము మొత్తము రు. 970-1-0 తొమ్మిదివందల డెబ్బదిరూపాయిల ఒక్క ఉణా ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్ బందరు వారి నెం. చెక్. 04170 చెక్కుద్వారా అందజేసినందులకు నా కృతజ్ఞతాపూర్వక అభినందనములు.

మరియు తాముమ్మా తను సంస్థ తరపున పనిచేయువారుమ్మా, నాబోటి కుటుంబములకు పలుపు యిట్టి సాంఘిక సేవను కొనియాడతగినది.

కుటుంబరక్షణనిమిత్తము ప్రతివారును యీసంస్థలో బీమాచేసి తమ కుటుంబములకు రక్షణ ఏర్పాటుచేయగలరని విశ్వసించుచున్నాను.

బందరు 12-11-42 } చిత్తగించవలెను, (సం.) రాళ్లభండి వెంకటలక్ష్మీనరసమ్మ వ్రాలు.

A
JOB
WITH A
FUTURE

GOOD PAY & QUICK PROMOTION
IN THE ROYAL INDIAN NAVY

There are good jobs waiting for qualified men in the following trades:

MECHANICAL ENGINEERING
RADIO ENGINEERING
ELECTRICAL ENGINEERING
JOINERY & SHIP CONSTRUCTION

Applicants should be between 18 and 30 years of age, of matriculation standard and either possess a Diploma or Certificate from a Technical Institute or College—or have served four years as an apprentice in an engineering firm or dockyard.

★

Apply to the nearest TECHNICAL RECRUITING OFFICE or write to: A. G. 2(b) RECRUITING DIRECTORATE, ADJUTANT GENERAL'S BRANCH, GENERAL HEADQUARTERS, NEW DELHI.

T. 2951—

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టనట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సహాయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావింగుదురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగనున్నను, పూర్తిచెవుడైనను, తీవ్రమని చెవుడైనను, జ్వరమువలన గాని, నరములబలహీనతవలనగాని, అంతువలన గాని, మరియేయితర కారణములవల్ల గాని కలిగిన చెవుడైనను అన్నమాయలేకుండ మాయము చేయుటకూడ అగును. మరియు నిరికిశక్తి శాశ్వతముగ నుండును. ఔషధమునుచే సేవకు వేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు 5 పోస్టేజి అ. 9

ఏజంటు: ఆస్ప్రో అండు కంపెనీ, 16, టేలర్స్‌రోడ్డు, కీల్పాక్, మద్రాసు

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.